# నేడు శ్రీకృష్ణ అవతారము

-బలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు



16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 31, డిసెంబర్ 2022 16 పేజీలు

## అక్రమ డిప్యుటేషన్లపై ఉపాధ్యాయ సంఘాల

# కన్నెర్ర

అసలు సూత్రధారి ట్రైబల్ వెల్ఫేర్ డీడీనే.?

వెల్ఫేర్ ఆఫీసర్లకు డిప్యుటేషన్లు

ఉపాధ్యాయులకు వారి పదవులు

లక్షల్లో చేతులు మారుతున్న వైనం

వెంటనే రద్దు చేయాలని పలు సంఘాల డిమాండ్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్ -ప్రభాతవార్త:** 'గాడిద చేసే పని గాడిద చేయాలి.. గుర్రం చేసే పని గుర్రం చేసే పని గుర్రం చేయాలి' అంటూ మన పెద్దవాళ్లు చెప్పిన మాట ఊరకనే కాదండోయ్... అదేదో ఊతపదం కాదు. కావాలని చెప్పిన విషయం కూడా కాదు. ఎందుకంటే ఎవరు చేసే పనిని వారు మాత్రమే చేస్తే ఆ పని సక్రమంగా, సజావుగా జరుగుతుంది. కానీ ఎలాంటి అనుభవం లేని వారిని తీసుకొచ్చి అందలం ఎక్కిస్తే మొదటకే మోసం వస్తుంద ని మన వాళ్లు ముందే ఊహించి చెప్పిన అక్షర సత్యమే ఈ మాట. అయితే ఈ విష యం తెలియదో... లేక సదరు అధికారిణి చదువుకునే రోజుల్లో ఈ మాట విన్నా కానీ మర్చిపోయారో ఏమో తెలియదు కానీ, అచ్చం మనం అనుకున్న సామెతలాగానే ఇక్కడ అక్రమ డిప్యుటేషన్లు చేస్తున్నారు.



ఉన్నత పదవిలో ఉన్న అధికారిణి వసతి గృహ సంక్షేమ అధికారి బాధ్యతలను ఉపాధ్యాయులకు ఇవ్వడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా... అసలు ఇలా ఎక్కడా జరగని విధంగా భద్రాచలం ఐటీడీఏ సంక్షేమశాఖలో జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డిప్యుటేషన్ రద్దు అంటూనే మరలా వెల్ఫేర్ఆ ఫీసర్లకు డిప్యుటేషన్లు చేస్తూ వారి స్థానాల్లో ఉపాధ్యాయులను కేటాయించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

2 లో..



## ఆందోళనలో రైతులు

ఇళ్లలోనే నిల్వ

క్వింటా పత్తికి రూ. 10 వేలు ఇవ్వాలంటున్న రైతన్న

# పత్తిధర పతనం

2 లో..

ప్రభాతవార్త, ఖమ్మం

ఎండనకా, వాననకా ఆరుగాలం కష్టించి రైతులు పత్తి సాగు చేశారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఆశించిన దిగుబడి సాధించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. అదునులో పత్తి సాగు చేశారు. ముందుగా పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో ఆశించిన దిగుబడి రావడంతో పాటు మంచి ధర పలుకుతుందని ఆశించారు. అధిక వర్షాలకు పత్తి దిగుబడి తగ్గి ప్రస్తుతం ధర కూడా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.పత్తి రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. అనుకున్న ధర





2లో...

# యువత గీత దాటొద్దు...!

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు...

**పోలీస్ కమిషనర్ హెచ్చరిక**

ఖమ్మం క్రైమ్,డిసెంబర్ 30, ప్రభాతవార్త ః నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నిర్వహించుకునే సంబురాలు ఇతరుల్ని ఇబ్బందిపెట్టే విధంగా ఉండకూడదని పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ శుక్రవారం పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సరం వేడుకలు సజావుగా జరుపుకునే విధంగ పోలీసులకు సహకరించాలని సూచించారు. జిల్లాలో



2లో...

## ప్రజాస్వామ్య శక్తులను

# ఏకం చేయాలి

ఏకఛత్రాధిపత్యం కోసం బీజేపీ కుటిల యత్నాలు

మోడీ, షా మాత్రమే శాశ్వతం కాదు

వామపక్ష పాలన ఉంది కాబట్టే కేరళ అభివృద్ధి

మోడీ పాలనలో ఆకలి దేశంగా భారత్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలో సంఘం జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్

ఖమ్మం ప్రభాతవార్త

ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్న బీజేపీ చివరకు విపక్షాలు కూడా లేకుండా చేయాలని చూస్తున్నదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు విజయ రాఘవన్ అన్నారు. మోడీ, అమిత్ షాలు మాత్రమే శాశ్వతం కాదన్నారు. క్షేత్రస్థాయిలో మన ప్రజా స్వామ్య పురోగామి శక్తులను మనవైపు తిప్పుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో వేదగిరి శ్రీనివాసరావు నగర్(భక్త రామదాసు కళాక్షేత్రం)లోని అమరవీరుల

# అక్రమ డిప్యుటేషన్లపై ఉపాధ్యాయ సంఘాల కన్నెర్ర

(మొదటి పేజీ తరువాయి..)

సదరు ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మాత్రం లక్షల్లో ముడపులు తీసుకొని ఈ విధంగా చేస్తున్నారంటూ పలువురు చెప్తున్నారు. అసలు వసతి గృహ బాధ్యతలు నిర్వహించే అవగాహన ఉపాధ్యాయులకు ఉండదు... వారు తరగతులు బోధిస్తారు... కానీ కావాలనో... లేక తీసుకన్న ముడుపులకు న్యాయం చేయాలనే ఏమో తెలియదు కానీ ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మాత్రం అందరినీ షాక్‌కు గురి చేస్తున్నారు. ఉద్యోగులను బదిలీ చేయడం, డిప్యుటేషన్ క్యాన్సిల్ చేశామని చెప్పి మరలా డిప్యుటేషన్లు ఇవ్వడం, ఒరిజినల్ పోస్టులు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం... ఇలా అన్ని రకాలుగా వెల్ఫేర్ ఆఫీసర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. భారీగానే డబ్బులు చేతులు మారి ఉంటాయని, లేకపోతే ఎన్నడూ లేని విధంగా సదరు అధికారిణి చేయడం ఏంటని పలువురు ఆరోపిస్తున్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఒక పద్దతి ఉంటే... ఇప్పుడు మరో పద్దతి అంటూ... అసలు టీచర్లకు వెల్ఫేర్ ఆఫీసర్ పదవులు ఇవ్వాల్సిన అవసరం ఏముందంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. తాజాగా భద్రాచలం కన్వర్టెడ్ బాలుర ఆశ్రమ పాఠశాలలో చేపల కూరతో విందును ఏర్పాటు చేయడం ఏంటంటూ పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఐటీడీఏ భద్రాచలం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పప్పుతో భోజనం... ఉపాధ్యాయులకు చేపల కూరతో ఆహారం అందించిన ఘటనపై విచారణ చేసి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**– టీచర్లకు వెల్ఫేర్ ఆఫీసర్ బాధ్యతల కేటాయింపును విరమించుకోవాలి : అమరనేని రామారావు, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు**



ఉపాధ్యాయులకు వసతి గృహ సంక్షేమాధికారి బాధ్యతల కేటాయింపును విరమించుకోవాలి. భద్రాచలం ఐటీడీఏ సంక్షేమశాఖలో జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డిప్యుటేషన్ రద్దు అంటూనే మరలా డిప్యుటేషన్లు చేస్తూ వారి స్థానాలను ఉపాధ్యాయులకు కేటాయించడాన్ని విరమించుకోవాలి. ఇలాంటి చర్య వల్ల ఉపాధ్యాయులకు, సంక్షేమ అధికారులకు ఘర్షణలు పెరిగే అవకాశం ఉంది. గిరిజన సంక్షేమశాఖపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. వెంటనే వెనక్కి తీసుకోవాలి. వసతిగృహ సంక్షేమాధికారి పోస్టులను లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారో కూడా అర్థం కావడం లేదు. ఐటీడీఏ పీవోని, డీడీని కొందరు పక్కదారి పట్టించారు. గతంలో హెచ్‌డబ్ల్యూవోల పరిస్థితి ఎలా ఉండేదో వారికి వివరించకుండా కొందరు చక్రంతిప్పి మాదే ఈ విజయం అని ఉపాధ్యాయ సంఘాలు ప్రకటించుకుంటున్నారు. యధావిధిగా జనరల్ హాస్టల్‌లో వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టును కొనసాగించాలని, వసతిగృహాల్లో పర్యవేక్షణ లోపంతో పనిభారంతో రికార్డులు మెయింటైన్ చేయలేక, విద్యార్థులను సంరక్షణ చేయలేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నటువంటి ఆశ్రమ పాఠశాలలో, సంవత్సరానికి ఒక వార్డెన్‌ని మార్చి ప్రతీ సంవత్సరం వార్డెన్ పోస్టు కోసం విద్యార్థులను పావులుగా వాడుకొని రాజకీయం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. ఇలాంటి పద్ధతికి స్వస్తి పలకాలి. డిప్యుటేషన్లు రద్దు చేసి ఎవరి స్థానాలు వారికి కేటాయించాలి.

**– సంక్షేమం, ఉపాధ్యాయ రంగాలను కలపడం సరికాదు : వజ్జా సురేష్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు**



సంక్షేమ రంగాన్ని, ఉపాధ్యాయ రంగాన్ని కలపడం సరికాదు. వసతి గృహ సంక్షేమ అధికారులకు, ఉపాధ్యాయులకు గొడవలు పెట్టే ఆలోచనను అధికారులు విరమించుకోవాలి. జిల్లాలో ఐటీడీఏ పరిధిలోని హాస్టల్ సంక్షేమాధికారి పర్మినెంట్ పోస్టులను ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తునన ఉపాధ్యాయులకు ఇవ్వడం సరైంది కాదు. ఈ చర్య వల్ల సంక్షేమ అధికారులకు, ఉపాధ్యాయులకు మధ్య ఘర్షణలు పెరిగే అవకాశం ఉంది. సంక్షేమ అధికారుల పోస్టులు వారికే ఉంచాలి. టీచర్లను ఉపాధ్యాయులలోనే కొనసాగించాలి. ఆశ్రమ పాఠశాలలకు కూడా ప్రత్యేకంగా వసతి గృహ సంక్షేమాధికారిని నియమించాలి. ప్రస్తుతం సంక్షేమ అధికారులుగా కొనసాగుతున్న వారి స్థానాలను టీచర్లతో భర్తీ చేసే ఆలోచనను విరమించుకోవాలి.

# పత్తి ధర పతనం

(మొదటి పేజీ తరువాయి..)

వస్తుందని ఇళ్లల్లో పత్తిని నిల్వ చేశారు. మంచి ధర పలకగానే మార్కెట్‌కు తరలించి లాభాలు గడించవచ్చని ఆశించిన పత్తి రైతులకు నిరాశే ఎదురైంది. ఈ ఏడాది జూన్, జులై మాసాల్లో పత్తి సాగు చేశారు. ఎక్కువగా ఆయకట్టు లేని గ్రామాల్లో పత్తి సాగుకు శ్రీకారం చుట్టారు. చెరువులు, బోర్లు, బావుల కింద రైతులు అదునులో పత్తి సాగు చేసి వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఒక్కొక్క ఎకరాకు రూ. 25 - 30 వేలు పెట్టుబడితో సకాలంలో పత్తి సాగు చేశారు. జూలై, ఆగస్టు మాసాల్లో కొంత మేరకు పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో దిగుబడి సాధించవచ్చని రైతులు భావించారు. సెప్టెంబర్ మాసంలో అధ్కి వర్షాలు రావడంతో పత్తి చెట్టు మీదనే కొంత మేరకు మురిగిపోయింది. అంతే కాకుండా పత్తి నల్లబడింది. దీంతో ఆశించిన దిగుబడి రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయింది. ఎకరానికి 8 నుండి 10 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని ముందుగా రైతులు భావించారు. కేవలం ఎకరానికి ఐదు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో 4 క్వింటాళ్ల దిగుబడికే పరిమితమైంది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఒక్కసారిగా ధర పడిపోయింది. దీంతో రైతులు పాలుపోని పరిస్థితిలో ఉండిపోయారు. క్వింటాకు రూ. 10 వేలు పైచిలుకు ధర పలుకుతుందని ఆశించగా ప్రస్తుతం రూ. 7000-7500 వరకు మాత్రమే ధర ఉంది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు అంటున్నారు. అందుబాటులో ఉన్న మార్కెట్‌కు పత్తిని అమ్మేందుకు తరలిస్తున్నారు. మార్కెట్ సౌకర్యం లేని రైతులు మధ్య దళారీలను ఆశ్రయించి మరింత నష్టపోతున్నారు. ఇదిలా ఉండగా పత్తి ఏరేందుకు కూలీల ఖర్చు కూడా పెరిగిపోయింది. ఒక్కొక్క కూలీకి రోజుకు రూ. 250 నుండి 300 చెల్లిస్తున్నారు. వేరే గ్రామాల నుండి కూలీలను రప్పించుకుని అదనంగా రూ. 50-100 చెల్లించి పత్తి ఏరించాల్సిన పరిస్థితి నెలకొంది. కిలోల చొప్పున అయితే కిలోకు రూ. 15 నుండి 20 చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో కూలీల ఖర్చు కూడా అధికమై రైతుల పెట్టుబడి మరింత పెరిగింది. కౌలుకు తీసుకున్న రైతుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. అప్పుల ఊబిలో కూరుకుపోయామని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఇళ్లల్లో నిల్వ ఉంచిన పత్తిని వచ్చిన రేటుకు రైతులు మార్కెట్‌కు తరలించి అమ్ముతున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని పలువురు పత్తి రైతులు కోరుతున్నారు. లేని పక్షంలో అప్పుల ఊబిలో కూరుకోక తప్పదంటున్నారు.

# యువత గీత దాటొద్దు...!

(మొదటి పేజీ తరువాయి..)

ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన పోలీసుల బంధోబస్తు అఇన్న ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్, విస్తృతంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైన మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. సంతోషకరమైన వాతావరణంలో జరుపుకునే నూతన సంవత్సర వేడుకలలో మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేస్తూ ప్రమదాల భారిన పడి మీ కుటుంబాలలో విషాదం నింపే పరిస్దితి తీసుకొని రాకండా ప్రతి పౌరుడు బాధ్యతగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ నెల 31న రాత్రి నిర్ణీత సమయంలోనే మద్యం దుకాణాలు, డాబాలు, బార్లు, రెస్టారెంట్లు, హోటల్‌లు మూసివేయాలన్నారు. ప్రధాన కూడళ్ళలో పోలీస్ పీకెటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహన చోదకులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ర్యాలీలు, బాణాసంచా పేలుడు నిషిద్ధమని తెలిపారు. హైస్పీడ్ నియంత్రణకు బారీగేట్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. త్రిబుల్ రైడింగ్, మైనర్లు రైడింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారించి తనికీలు చేయాలని, మద్యం మత్తులో ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చినటువంటి వరి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సామాన్యుని చేతిలో వజ్రాయుధం సహ చట్టం

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

సామాన్యుని చేతిలో వజ్రాయుధం సమాచార హక్కు చట్టమని రాష్ట్ర సమాచార కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్‌నాయక్ పేర్కొన్నారు. ఎంజి యూనివర్సిటీలో శుక్రవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య చొల్లేటి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనానికి సమాచార హక్కు చట్టం ఒక మంచి సాధనమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక పథకాలను, ఫలాలను సామాన్యులకు, నిజమైన లబ్దిదారులకు అందించడంలో చేయూతనిస్తుందని తెలియజేశారు. సహచట్టం 2005లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సవివరంగా విద్యార్థులకు వివరించారు. ప్రజా ప్రయోజనం ఉన్న ఏ అంశాన్ని అయినా ప్రభుత్వం నుండి నిధులు పొందుతున్న ఏ సంస్థ నుండైనా సమాచారాన్ని అభ్యర్థించవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్రారెడ్డి, కార్యశాల డైరెక్టర్ అలువాల రవి, రిజిస్ట్రార్ తుమ్మా కృష్ణారావు, న్యాయ విభాగాధిపతి ఎన్. వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య శక్తులను ఏకం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాంగణంలో తెలంగాణ వ్యవసాయ రాఇ్మక సంఘం రాష్ట్ర మూడో మహాసభలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి సోమయ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాయకులు అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. సంతాప తీర్మానాన్ని వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ ప్రవేశపెట్టారు. మహాసభ రెండు నిమిషాల మౌనం పాటించి అమరవీరులను స్మరించుకున్నది. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య అధ్యక్షత వహించిన మహాసభను ఉద్దేశించి విజయరాఘవన్ మాట్లాడుతూ.. వీర తెలంగాణ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీ నిరంకుశ రాజకీయాలు చేస్తూ పార్లమెంట్, అసెంబ్లీలను ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నదన్నారు. సామాన్య ప్రజానీకం గురించి మాట్లాడే అవకాశం కూడా ఇవ్వట్లేదనీ, కుల మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని విమర్శించారు. మనిషి అని అనే భావనను కూడా నశింపజేస్తున్నదన్నారు. వెనుకబడిన వర్గాలు బతికే పరిసనఇథతి కూడా లేదన్నారు. లౌకిక విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. వామపక్ష పాలనలో ఉంది కాబట్టే కేరళ అభివృద్ధిలో మానవాభివృద్ధి సూచిలో నెంబర్‌వన్‌గా ఉందని చెప్పారు. కాబట్టే భూ సంస్కరణలు, భూ పున:పంపిణీ తమ రాష్ట్రంలో సాధ్యమైందని తెలిపారు. కేరళ రూపంలో దేశానికి ప్రత్యామ్నాయ పాలన ఉందన్నారు. తమ రాష్ట్రంలో ఎనిమిది లక్షల మంది వ్యవసాయ కార్మికులుంటే తమ సంఘంలో 25లక్షల మంది సభ్యులున్నారని తెలిపారు. సమస్యలు ఎదుర్కొంటున్న ఇతరులూ సంఘంలో ఉన్నారని చెప్పారు. 75 ఏండ్ల ఆజాదీకా అమృత్ మహోత్సవాలు జరుపుతున్న తరుణంలోనూ ఆకలి దేశంగా ఉండడం శోచనీయమన్నారు. ఈ విషయంలో ప్రపంచంలో మన దేశం 121వ స్థానంలో ఉండడం దారుణమని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎస్టీ, ఎస్సీ మహిళలపై ఆకృత్యాలు అధికమయ్యాయని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ పేదల భూములు గుంజుకునే చర్యలు అయ్యాయని చుట్టుపక్కల కూలీ పోరాటాలు చెప్పకోదగ్గవనీ, ముదిగొండలో ఏడు గురు భూ పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన విషయాన్ని స్మరించుకు న్నారు. భూ పారాటాల్లో సంఘం చోరవ మంచి ఫలితాలను రాబట్టిందన్నారు.

**డాక్టరైనా.. యాక్టరైనా కష్టజీవుల పక్షానే.. : ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్**

డాక్టరైనా, యాక్టరైనా కష్టజీవుల పక్షాన నిలబడాల్సిందేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ అన్నారు. రైతు ఉద్యమనాఇ్న స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించాలని పులుపునిచ్చారు. కమ్యూనిస్టుల పని అయిపోయింద అనే వారికి నిన్నటి సభ కమ్యూనిస్టులతోనే ప్రజలకు పని ఉందనే ఆవశ్యకతను చాటిందని చెప్పాను. ఈ మహాసభల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కౌలురైతు, రైతుబంధు, రుణ సౌకర్యం, విద్యా, వైద్యం లాంటి కనీస సౌకర్యాల కోసం ఫలవంతమైన చర్చలు మహాసభల్లో జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులందర్నీ ఐక్యం చేసి కుల, మత ప్రాంతీయ ధోరణిలతో పనిచేసే విచ్ఛిన్నకర శక్తులను దూరం చేస్తూ దృఢమైన ప్రణాళిక రూపొందించాలని ఆకాంక్షించారు.

**దున్నే భూములను లాగి కార్పొరేట్లకు ధారాదత్తం : వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య**

దున్నేవాడికే భూమి అని వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులు పుచ్చలపల్లి సుందరయ్య పోరాడితే నేటి పాలకులు మాత్రం కార్పొరేట్ శక్తులకు భూమి అన్నట్లు చేస్తున్నారని వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు పి సోమయ్య అన్నారు. నిజమైన అన్నదాత అంటే వ్యవసాయ కార్మికుడేనని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు ఓ చట్ట ఉండాలని సీపీఎం నేత, మాజీ ఎంపీ హరికిషన్ సింగ్ సూర్జిత్ పార్లమెంట్‌లో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మహాసభలో యాదాద్రి భువనగిరి నాయకులు రొడ్డ అంజయ్య, వేముల మహేందర్ జ్ఞాపకార్థం ఆ జిల్లా నుంచి జ్యోతిని తీసుకొచ్చి విజయరాఘవన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్, ఉపాధ్యక్షులు విక్రమ్, కేరళ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రన్, వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్‌వెస్లీ, స్కైలాబ్‌బాబు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరామనాయక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, వ్యకాస జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, పొన్న వెంకటేశ్వర్లు, వేదగిరి శ్రీనివాసరావు సతీమణి కళావతి, వేముల మహేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



పినపాక, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు ఎంపీపీ గుమ్మడి గాంధీ శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తుందని, అందులో భాగంగా ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలకు మాత్రమే కాకుండా మండల, జిల్లా పరిషత్ పాఠశాలలను సైతం మన ఊరు మన బడి పథకం ప్రవేశపెట్టి పాఠశాలలో విద్యార్థులకు అవసరాల అనుగుణంగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ విద్యారంగానికి అందిస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:



కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని శుక్రవారం చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం ఆరు అంశాలపై చర్చించారు. పట్టణ సుందరీకరణకు రూ.5 లక్షలు, వనమా పార్కు ఏర్పాటుకు రూ.50 వేలు, శిథిల నిర్మాణాల తొలగించేందుకు రూ.లక్ష, శానిటేషన్ పనులకు కావాల్సిన సామాగ్రి కొనుగోలుకు రూ.5 లక్షలు, శానిటేషన్ సిబ్బందికి యూనీఫాం కోసం రూ.5 లక్షలు, 36 వార్డుల్లో చెత్త సేకరణకు డస్ట్‌బిన్‌ల పంపిణీ కోసం రూ.50 లక్షల నిధులు సరిపడనందున మరో రూ.18 లక్షల నిధులు కేటాయించేందుకు పరిపాలన పరమైన అనుమతులు వచ్చాయని అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ఇంచార్జి కమిషనర్ ఎల్‌వీ సత్యనారాయణ పాల్గొన్నారు. ప్రధాని మోడీ తల్లి హీరాబేన్ మృతికి, మంత్రి కేటీఆర్ మామ హరినాథ్‌రావు మృతికి సంతాపం తెలిపారు. వారి ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు.

# యువజన ఉత్సవాలను విజయవంతం చేయండి

కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

26వ,జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా శుక్రవారం కోరారు.జిల్లా స్థాయిలో యువజన ఉత్సవాలను 2022-23 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉన్న యువ కళకారులను ప్రోత్సహించుటకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుటకు అవకాశం కల్పింస్తున్నందున మండల పరిధిలోని యువ కళాకారులు వినియోగించుకోవాలని కోరారు.సామూహిక వ్యక్తిగత ప్రదర్శనల ద్వారా జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ఉత్తమ కళాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనుటకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.జిల్లా యువజన, క్రీడల కార్యాలయం జనవరి 4న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నందన్నారు. పూర్తి వివరాలకు జిల్లా యువజన, క్రీడల కార్యాలయం(సెట్‌కం) డీఆర్డీఏ బురాన్‌పురం ఖమ్మం 98499913068, 994క8207271ను సంప్రదించాలని ఆయన కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బైరు నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

అయ్యప్ప స్వామి జన్మ వృత్తాంతంపై బైరు నరేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మండల ప్రధాన కార్యదర్శి తంగిల్లపల్లి తిరుపతయ్యస్వామి,మండల కోశాధికారి కన్నమాల రాంబాబుస్వామి శుక్రవారం డిమాండ్ చేశారు. హిందూ దేవుళ్ళపై ఇటువంటి అనుచిత వ్యాఖ్యాలు బైరు నరేష్ చేయడం అమానుషమన్నారు. ఈ సమావేశంలో అయ్యప్ప భక్త మండలి గురుస్వాములు భాగం రామారావుస్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, కామా వెంకటేశ్వర్లు స్వామి, దుంపటి ఉపేందర్, నవీన్, రాజేష్, గుగ్గిల రవి, నిఖిల్, సతీష్, గొట్టం మురళిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఐ, ఎస్సైలకు సన్మానం

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండల పోలీస్ స్టేషన్ రాష్ట్రస్థాయిలో అన్ని అంశాల్లో మొదటి ర్యాంకు సాధించినందుకు ఎంపీపీ భూక్యా సోనా ఆధ్వర్యంలో సీఐ రమాకాంత్, ఎస్సై ప్రవీణ్‌లను సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు. సిబ్బందికి స్వీట్లు తినిపించారు. రాష్ట్రేస్థాయిలో అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం బాబురావు, సర్పంచ్‌లు మాలోత్ బలరాం నాయక్, భూక్యా పద్మ, తాటి పద్మ, పడిగ ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

సుజాతనగర్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:

మండలంలోని మంగపేట గ్రామంలోని ఎదుళ్లవాగు వద్ద సీతంపేటకు చెందిన వ్యక్తి పెద్ద ఎత్తున పేకాట ఆడిస్తున్నారని వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఆట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై పండుగ తిరుపతిరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఇద్దరిని పట్టుకోగా పది మంది పారిపోయారు. రెండు బైక్‌లు, రూ.1060 నగదు దొరికినట్లు తెలిపారు. జూదం ఆడినా, ప్రోత్సహించినా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా జూదం ఆడినట్లు గుర్తిస్తే తమకు సమాచారం అందజేయాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు అరెస్ట్




కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి లంబాడీహక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15ను ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని, గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలకు పక్కా భవనాలు ఏర్పాటు చేసి, గిరిజన విద్యార్థులకు మెనూ చార్జీలను తక్షణమే పెంచాలని, తండాలను ప్రత్యేక రెవిన్యూ గ్రామ పంచాయితీలుగా గుర్తించి ఒక్కొక్క గ్రామ పంచాయితీకి రూ.5కోట్ల బడ్జెట్ కేటాయించాలనే డిమాండ్‌లతో ప్రగతిభవన్‌ను శుక్రవారం ముట్టడించారు.అప్పటికే ప్రగతి భవన్ వద్ద భారీగా మోహరించిన పోలీసులను సైతం తోసుకొని భారీస్థాయిలో ఎల్‌హెచ్‌పిఎస్, గిరిజన విద్యార్థి సంఘం కార్యకర్తలు, ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలబాయి తెలిపారు.అరెస్ట్ చేసిన వారందరిని గోషామహల్ పిఎస్‌కి తరలించారని అన్నారు.అరెస్ట్ అయిన వారిలో ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గణేష్ నాయక్, జీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బంజారా, రాష్ట్ర ఇన్‌చార్జీ రంజిత్ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాతృనాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనితబాయి, విజయ్‌బాబు, మాన్సింగ్‌నాయక్, జ్యోతి బాయి, ఇతర సంఘ సభ్యులు అధిక సంఖ్యలో ఉన్నట్లు తెలిపారు.

## సెల్యూట్ తిరంగా జిల్లా అధ్యక్షులుగా పేరసాని

కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం రామకృష్ణాపురం కు చెందిన యువకుడు పేరసాని సందీప్ సెల్యూట్ తిరంగా జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు.జాతీయ వాద దేశ భక్తిని పెంపొందించేందుకు రూపొందించబడిన ప్రభుత్వఏతర సంస్థ అయిన సెల్యూట్ తిరంగా జిల్లా అధ్యక్షులుగా సందీప్ పేరసానిని నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్‌బాబు శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సందీప్ మాట్లాడుతూ.... రాష్ట్ర కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్‌బాబుకు, రాష్ట్ర అధ్యక్షులు సత్యవీర్ ఆర్యాకు కృతజ్ఞతలు తెలిపారు.సెల్యూట్ తిరంగా సంస్థను మరింతగా ముందుకు తీసుకుని వెళ్ళేందుకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా ప్రజలలో దేశభక్తిని పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు సెల్యూట్ తిరంగా సంస్థ ద్వారా చేస్తానని తెలిపారు.

## బర్లగూడెంలో నర్సరీ పనులను పరిశీలించిన ఎంపీడీవో గుప్తా



కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం బర్లగూడెం పంచాయితీలో ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా శుక్రవారం పర్యటించారు.నర్సరీలో మొక్కల పెంపకానికి గాను చేపడుతున్న బ్యాక్ ఫిల్లింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పలు సలహాలు, సూచనలు సిబ్బందికి చేశారు.అదే విధంగా ఎవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను కూడా పరిశీలించారు.అనంతరం పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి 7 రకాల రిజిస్టర్‌లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి విజయ, పంచాయితీ సిబ్బంది, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పిడియాక్టు నమోదు చేయాలి

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :



అయ్యప్పస్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ పై పిడి యాక్టు ప్రకారం శిక్షించాలని ,అతనిపై పోలీస్ కేసు నమోదు చేయాలని దమ్మపేట మండల గురుస్వామి శ్రీరాముల నర్సింహాచారి గురుస్వామి ఆధ్వర్యంలో దాదాపుగా 20 మంది గురుస్వాముల సమక్షంలో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత 20 సంవత్సరాలుగా అయ్యప్ప దీక్ష చేస్తూ హిందూమత ప్రచారానికి శ్రీకారం చుట్టిన గురుస్వామి తన సహచర బృందంతో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైరి నరేష్ అనే వ్యక్తి అయ్యప్ప స్వామి పై చేసిన అనుయచిత వ్యాఖ్యలపై పిడియాక్టు ప్రకారం చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయ్యప్ప స్వామి పై ఓయు విద్యార్థి నరేష్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని హిందూ సమాజ భక్తులు బగ్గుమన్నారు. అడ్డగోలుగా మాట్లాడిన బైరి నరేష్‌ను అరెస్ట్ చేయాలంటూ అయ్యప్ప భక్తులు ఆందోళనకు దిగారు. నారాయణపేట జిల్లా కోస్గిలో నాస్తిక సమాజసభ్యునిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పరారిలో ఉన్న నరేష్ ను వెంటనే అధుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు గంగాధర శ్రీను గురుస్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా భారతీయులమైన ప్రతిఒక్కరికీ భావ స్వేచ్ఛ ప్రకటన ఉంది కదా అని ఇతర మతస్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు.

హిందూవులకు ఇతర మతాలను గౌరవించడం తప్ప హేళన చేసే కుసంస్కృతి లేదన్నారు. భారత దేశంలో ఎవరి మతాచారాలు వారికి ఉంటాయని , కేవలం మతాల మధ్యన, కులాల మధ్యన చిచ్చు రేపి లా అండ్ ఆర్డర్ ను విచ్ఛిన్నం చేయడానికే కొన్ని మత సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. సాక్షాత్తు అయ్యప్ప జన్మరహస్యం పై కామెంట్ చేసిన వ్యక్తి అంతకు అంతగా క్షీణిస్తాడని అయ్యప్పదేవాలయ అర్చకులు , కాశీ పండితులు అన్నారు. తదనంతరం స్థానిక అయ్యప్ప దేవాలయం నుండి పాదయాత్రగా వెళ్ళి పోలీస్ యసై శ్రావణ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో జానకి రామ్ గురుస్వామి,సిద్దిన రాముడు గురుస్వామి, యార్లగడ్డ సూరిబాబు గురుస్వామి, మిడతా లక్ష్మీనారాయణ గురుస్వామి, రామారావు , సర్వేశ్వరరావు, లక్ష్మణరావు, జోనెబోయిన శ్రీను గురుస్వాములు పాల్గొన్నారు.




# బలరామవతారంలో దర్శనమిచ్చిన పర్ణశాల రామయ్య



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి శుక్రవారం బలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బలరామవతారంలో అవతారంలో ఉన్న స్వామి వారిని దర్శించుకునేందుకు పలువురు యాత్రికులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో అవతరించి "కృషితో నాస్తి దుర్భిక్షం" అన్న దానికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణుడికి అన్నగా నిలిచి, ఆయన ధర్మస్థాపనలో సహకరించిన అవతారం శ్రీ బలరామావతారం. సంకర్షణునిగా పిలువబడే బలరాముడు ప్రలంబాసురుడనే రాక్షసుడిని సహరించాడు. ఈ అవతారాన్ని దర్శించిన వారిని మాందిగుళికా గ్రహాల బాధలు తొలగిపోతాయని పురాణాలలో ఉంది. కాగా మధ్యాహ్నం హరికథ కాలక్షేపం నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని పురవీధులలో ఊరేగింపులో తోడుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల స్పెషల్ ఆఫీసర్ నిరంజన్‌కుమార్, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఆలయ ఇంచార్జ్ చంటి, ఆలయ పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. శనివారం శ్రీస్వామి వారు శ్రీకృష్ణాశతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## ఔదార్యం చాటుకున్న నవభారత్ కంపెనీ

### -విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



పాల్వంచ నవభారత్ కంపెనీ యాజమాన్యం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులకు శుక్రవారం బ్యాగులు, పెన్సిల్స్, నోట్స్‌లు అందించి ఔదార్యం చాటుకున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్‌శర్మ చేతులమీదుగా సంస్థ బాధ్యులు శ్యాంసుందర్ అందించారు. ఈ సందర్భంగా సోమశేఖర్‌శర్మ మాట్లాడుతూ .. నవభారత్ యాజమాన్యం బాలికలకు అవసరమైన బ్యాగులను నోట్‌బుక్స్, పెన్సిల్స్‌ను అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినిలకు మౌళిక వసతి సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు భవిష్యత్తులో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు నాగారజు, శేఖర్, సైదులు, సతీష్, మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య, ప్రధానోపాధ్యాయురాలు దూదని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పీహెచ్‌సీలో పోస్టుమార్టం సేవలు పునఃప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :


పోస్టుమార్టం జరిగిన వ్యక్తి మృతదేహం

జిల్లా వైద్యశాఖ అధికారి ఆదేశాల మేరకు దుమ్ముగూడెం పీహెచ్‌సీలో పోస్టుమార్టం సేవలు శుక్రవారం పునఃప్రారంభమయ్యాయి. గత కొన్ని సంవత్సరాలుగా సిబ్బంది కొరత పోస్టుమార్టం నిర్వహించే గది లేకపోవడంతో ఆ సేవలను అధికారులు నిలిపివేశారు. ఇటీవల దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు పోస్టుమార్టం సేవలు పునఃప్రారంభించాలని డిఎం అండ్ హెచ్‌వోకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిఎం అండ్ హెచ్‌వో పోస్టుమార్టం సేవలు పునఃప్రారంబించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. గత గురువారం రాత్రి జిన్నెలగూడెం గ్రామసమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జడ్.వీరభద్రాపురం (బురకనగడ్డ) గ్రామానికి చెందిన సున్నం చంటి 22 సంవత్సరాలు అనే యువకుడు మృతిచెందాడు. అతని మృతదేహానికి శుక్రవారం దుమ్ముగూడెం పీహెచ్‌సీలో డా.బాలాజీనాయక్ ఆద్వర్యంలో శవపరీక్ష చేసి పోస్టుమార్టం నిర్వహించారు.



## పసిబాలుడికి ఆర్థిక సహాయం అందించిన చేయూత ట్రస్ట్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మొరంపల్లి బంజరగ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ భద్రాచలం పట్టణానికి చెందిన శీలం సాయిత్రి అనే మహిళకు జన్మించిన పసిబాలుడి వైద్యఖర్చుల కోసం రూ.5వేలు విరాళంగా అందించిన మానవత్వం చాటుకున్నారు. 3 సంవత్సరాల పసిబాలుడు చిన్నతనం నుండి అవయవాలు పెరుగుదల లేక చాలా అనారోగ్యంతో ఉండగా అప్పటి నుండి తల్లి సాయిత్రి కొడుకును బ్రతికించుకోవడం కోసం బంగారం, అప్పులు తెచ్చి సుమారు రూ.6లక్షల వరకు ఖర్చు చేసి వైద్యం చేయించిందని, ఇంకా డబ్బులు అవసరం ఉండడంతో కొడుకు కోలుకుని మంచిగా నడవాలని పలువురి దాతలను ఆర్థిక సహాయం కోరగా విషయం తెలుసుకున్న చేయూత ట్రస్ట్ రూ.5వేలు విరాళం అందజేసింది. పసివాడి వైద్యానికి దాతలు 9704195509కు ఫోన్ పే ద్వారా తమకు తోచినంత సహాయం కొడుకు తల్లిప్రేమ అందేలా దాతలు సహాయం చేయాల్సిందిగా ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, ట్రస్ట్ సభ్యులు గాదె నర్సిరెడ్డి, కైపు రామచంద్రరెడ్డి, శనల మల్లేష్, కే.చిన్నప్పరెడ్డి, కే.వెంకటేశ్వర్లు, కే.చిన్ననాగిరెడ్డి, కే.వెంకటరెడ్డి, మేడం అంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మాతృమూర్తి హీరాబెన్‌మోదీకు ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాతృమూర్తి హీరాబెన్‌మోదీ శుక్రవారం మరణించడంతో ఆమె ఆత్మకు శాంతిచేకూరాలాలకు బిజేపీ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హీరాబెన్ మోదీ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, కొంజర్లముక్తేశ్వరరావు, ఓబీసీ మోర్చాజిల్లా కార్యదర్శి పీసీ కేశవ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు పేరం ఉపేందర్, మండల కార్యదర్శి పాండురంగాచారి, అన్నం సత్యనారాయణ, బిజేవైఎం నాయకులు ములిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్, గడ్డం శ్రీహరి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జయరాజు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ద్వారా నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య స్థానిక కే.కే ఫంక్షన్‌హాల్ నందు ప్రభుత్వం నిర్వహించినటువంటి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. యేసు క్రీస్తు ప్రేమ, త్యాగం గొప్పదనాలను తన బోధనల ద్వారా లోకానికి తెలియజేశారని, క్రీస్తు ఎంచుకున్న మార్గం ఎంతో ఆదర్శనీయమైనదని ఆయన మాట్లాడారు. భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బలుసు సతీష్, సరెళ్ల వెంకటేష్, ప్టార్ పోషణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మకు దగ్ధం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ భద్రాచలం నగర శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ విద్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో శవ యాత్రను నిర్వహించి అంబేద్కర్ సెంటర్ నందు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఐటిడిఏ పీవోకు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ బానోత్ శ్రీకాంత్, నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్ మాట్లాడుతూ .. పెండింగ్‌లో ఉన్న రూ.2200 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేసి స్కాలర్‌షిప్‌లను ప్రతి నెల రూ.3500ల చొప్పున ప్రతి విద్యార్థి ఖాతాలో జయ చేయాలని, ఖాళీగా ఉన్న జేఎల్ అండ్ డీఎల్ పోస్టులను వెంటనే భర్తీ చేసి రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతిరూ.3,116 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ నెంబర్ శ్రీకాంత్, నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓగిరాల సాయిప్రసాద్, బాలాజీ, నగర ఉపకార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, పూర్వ ఏబీవీపీ నాయకులు ములిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, నగర కార్యదర్శి సభ్యుడు సాయికిరణ్, ముస్పతిరావు, సాయి, శివ, వెంకట్, బాలు, ఫణి, ప్రకాష్, మణికంత, షారోన్, సన్ని పాల్గొన్నారు.



# పత్తి రైతన్న దిగులు చెందకు

**-పత్తిమార్కెట్ ధర తగ్గడంతో పత్తిరైతులు దిగాలు -జనవరిలో మార్కెట్ ధర పెరగవచ్చని మార్కెట్ వర్గాల అంచనా**
**-15 రోజులు నిల్వ ఉంచితే రైతులకు ఆర్థికంగా లబ్ది -తొందరగా పడి దళారులకు అమ్మవద్దని మార్కెట్ వర్గాల సూచన**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
పత్తి పండించే రైతన్న పత్తి పంటకు రేటు లేదని దిగాలు చెందవద్దని మార్కెట్ వర్గాలు పత్తి రైతులకు సూచిస్తున్నాయి. ఈ సంవత్సరం పత్తి పంట వేసిన రైతాంగానికి మొదట పత్తి మార్కెట్ ధర రూ.9వేలు పలికింది. క్రమేపీ ఆ మార్కెట్ ధర తగ్గుతూ ప్రస్తుతం రూ.7వేల నుండి రూ.7500ల మధ్యలో ఉంది. పత్తికు మార్కెట్ ధర లేదని రైతులను నమ్మపలికి దళారులు దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిరైతులు నష్టాలను చవిచూస్తున్నారు. దుమ్ముగూడె మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది రైతులు సుమారు రూ.25వేల ఎకరాల్లో పత్తి పంటను సాగుచేస్తున్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు వెనుక వర్షాలు లేకపోవడం వల్ల పత్తి దిగుబడి తగ్గింది. ఎకరానికి 5,6 క్వింటాల కంటే ఎక్కువ



దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. పండిన 5,6 క్వింటాల పత్తి అయినా నాణ్యతగా ఉంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ధరలకు పత్తిని అమ్ముకుంటే రైతులు చాలా ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. ఎకరం పత్తి తీయడానికి సుమారు రూ.2500ల నుండి రూ.3000ల వరకు ఖర్చు అవుతుంది. దానికి తోడు పత్తిపంట పండించేందుకు వినియోగించే డీఏబీ, 17.2828 తదితర



ఎరువులు, మందులు రేట్లు పెరగడంతో పెట్టుబడి ఎక్కువ అవుతుంది. జనవరి నెలఖరి వరకు పత్తిపంటను నిల్వ ఉంచితే మార్కెట్‌లో పత్తి రేటు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెపుతున్నాయి. ప్రస్తుతం పత్తిరేటుకు మార్కెట్ లేకపోవడంతో తీవ్రంగా పత్తిరైతులు నష్టాన్ని చవిచూస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొన్ని రోజులు పత్తిరైతులు తమ పంటను నిల్వ ఉంచితే మార్కెట్‌లో పత్తిరేట్లు పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెప్తున్నారు.

## సర్వజ్ఞలో అనియల్ డే

*ఖమ్మం విద్యావిబాగం, , ప్రభాతవార్త :*
స్దానిక వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞన పాఠశాలలో జంతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు రకరకాల జంతువుల వేషధారణ ధరించి పాఠశాల అంతా అరణ్య వాతావరణం తలపించే విధంగా అలంకరణ చేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ ఆర్వి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.... భూమి మీద మనుషులతో పాటు ఎన్నో రకాల జంతువులు ఉన్నాయని వాస్తవానికి మనిషి కంటే ముందే





జంతువులు భూమీ మీద జీవించాయని, అయితే భూమి ఆవిర్బవించిన తర్వాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవని ఆయన తెలిపారు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జాతి జంతువులు కనుమరుగైపోతున్నాయని, ఇలా జంతువుల జాతులు అంతరించిపోకుండా వాటిని పరిరక్షించడానికి విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ముఖ్య ఉద్దేశ్యంతో జరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగ డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ... జంతువులకు సహజసిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతుజాతులను రక్షించడం వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇదే ప్రధానమని ఇందుకు ప్రతి ఒక్కరూ కూడ బాద్యత తీసుకోవాలని జంతు సంస్థలకు తెలియజేస్తున్నామని ఆమె అన్నారు. జతువుల పట్ల మనిషి హింసాత్మకంగా ప్రవర్తించరాదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపలన, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి: జెసి

*పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్30 ప్రభాతవార్త:*
మండలంలో ఉన్న ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం నాడు మండలంలోని అంగడిపేట స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ ను ఆయన పరిశీలించారు.అనంతరం మండలంలో ఇప్పటి వరకు కొనుగొలు చేసిన ధాన్యం వివరాలు,ప్రస్తుతం ఐకెపి సెంటర్‌లో నిల్వ ఉన్న ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి సెంటర్‌లో ఉన్న ధాన్యన్ని వారంలోపు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు,రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.జనవరి మొదటి వారంలోగా కొనుగోలు మొత్తం ప్రక్రియ



పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులు ధాన్యాన్ని పొలాల వద్దనే ఆరబెటుకుని తేమ శాతం,చెత్త, తాలులేకుండా శుభ్రమైన ధానా ్యన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,సీఈవో వెంకటేశ్వర్‌రెడ్డి,ఎవో పాండు,సిబ్బంది మహేష్,బిక్షం,ప్రభాకర్,అంకుల్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మనఊరు మనబడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

*హాలియా, ప్రభాతవార్త.*
మన ఊరు మనబడి పనులు వేగంగా కావడం లేదని జనవరి 5లోపు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి బిక్షపతి అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని ఎమ్‌పీపీఎస్ కొత్తపల్లి, ఎమ్‌పీపీఎస్ పంగవాని కుంట తండ, మోడల్ స్కూల్స్, జెడ్‌పీహెచ్ఎస్ ఎమ్ఆర్‌సీ అనుముల, ఎమ్‌పీపీఎస్ ఎమ్ఆర్‌సీ హాలియా పాఠశాలలను సందర్శించారు. ఎమ్‌డీఎఫ్ నిర్వహాణలో మెను సక్రమంగా పాటించాలని, నాణ్యత, విద్యార్థులకు సరిపోయే విధంగా కూరలు వండించాలని ప్రధానోపాధ్యాయులకు అదేశించారు. ఎఫ్ఎల్ఎనన రిజిస్టర్లు అందుబాటులో ఉండాలని, కృత్యాధార బోధనకు సంబంధించిన పాఠ్య ప్రణాళికలు అందుబాటులో ఉండేటట్లు ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు తరగతుల నిర్వహాణను తెలుసుకని జనవరి 10 లోపు సిలబస్ పూర్తి చేసి డివిజన్ క్లాస్‌లు చేపట్టాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు , ఉపాధ్యాయులకు సూచించారు.




## ప్రభాకర్‌రెడ్డికి జైలర్‌గా పదోన్నతి

*మధిర, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*
మధిర సబ్ జైలర్‌గా పనిచేస్తున్న నల్లా ప్రభాకర్‌రెడ్డికి జైలర్‌గా పదోన్నతి లభించింది. పదోన్నతితో ఈయనను సిద్దిపేట జిల్లా జైలుకు బదిలీ చేస్తూ ఈ మేరకు జైళ్ళ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరకాల సభ్ జైలర్‌గా విదులు నిర్వహిస్తున్న ఈయనను మధిర సబ్ జైలర్‌గా డిప్యటేషన్‌పై మూడేళ్ళ క్రితం నియమించారు. మూడేళ్ళ క్రితం జైల శాఖ డీజీగా ఉన్న వికేసింగ్ తీసుకున్న అనాలోచిత నిర్ణయం ప్రక్రియతో ఆనాటి నుండి డిప్యూటేషన్లపైనే రాష్ట్రంలోని పలు సబ్ జైల్‌లోని అధికారులు రెగ్యులర్ పోస్టింగ్లకు విరుద్దంగా విధులు నిర్వహిస్తున్నారు. మధిర సబ్ జైలర్‌గా ఉన్న మేదర రాజ్‌కుమార్‌ను సంగారెడ్డి జిల్లా జైలుకి డిప్యటేషన్‌పై పంపగా ఆయన ఈ పోస్టింగ్ పైనే ప్రస్తుతతం పరిగి సబ్ జైలరుగా పనిచేస్తున్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జైలు శాఖ అధికారుల పదోన్నతులు ఎట్టకేలకు ప్రారంభం కావడంతో రెగ్యులర్ పోస్టింగ్లలో అధికారులను నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## క్రీడా కారులకు ఎయిడ్స్‌పై అవగాహన



*మధిర, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*
ప్రతి ఒక్కరు హెచ్ఐవి/ఎయిడ్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్య పర్యవేక్షకులు లంకా కొండయ్య శుక్రవారం పేర్కొన్నారు. గత 4రోజుల నుండి మధిర మండలం దెందుకూరు బీసీ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న 2రాష్ట్రాల స్దాయి కబడ్డీ పోటీలలో పాల్గొన్న వివిధ ప్రాంతముల నుండి వచ్చిన యువ క్రీడాకారులకు, దెందుకూరు యూత్‌కు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న హెచ్ఐవి ఎయిడ్స్ మహమ్మారిపై తనదైన శైలిలో క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులకు స్దానిక ప్రజలకు హెచ్ఐవీ/ఎయిడ్స్ చిత్రపటంతో అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిజికల్ డైరెక్టర్‌లు (పీడీ) భాస్కర్, బనిగండ్లపాడు విజయ్‌భాస్కర్, పీఈటీలు కోన రమేష్, గూడూరు సత్యనారాయణరెడ్డి, కనకపూడి ప్రవీణ్, గ్రామ తెరాస నాయకులు నన్నెబోయిన గంగరాజు, ఫ్రెండ్స్ యూత్ కమిటీ వివిధ గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని తరిమికొట్టాలి




*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 30:*
53 ఏళ్ల ఎస్ఎఫ్ఐ ఉద్యమ స్ఫూర్తితో నూతన జాతీయ విద్యా విధానాన్ని తరిమికొట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐఅవిర్భావం సందర్భంగా హాలియా ప్రధాన సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ జెండాను అవిష్కరించి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన విద్యార్థుల న్యాయం కోసం పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంటన విడుదల కాక అనేక మంది పేద మద్యతరగతి విద్యార్తులు ఉన్నత చదువులు మద్యలో అపేస్తున్నారన్నారు. తక్షణమే విడుదల చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.




## నంగారభేరి జిల్లా అధ్యక్షుడిగా కేశవ్ నాయక్

*జూలూరుపాడు, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



నంగారాభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా గుగులోత్ కేశవ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ నియామక పత్రాన్ని అందించారు. మండలంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేవంలో ఆయన మాట్లాడుతూ... లంబాడీల హక్కుల పోరాట ఫలితంగానే తండాలను గ్రామ పంచాయతీలుగా పది శాతం రిజర్వేషన్‌నరు ప్రభుత్వం మెడలు వంచి రిజర్వేషన్లు సాధించిన ఘనత తమకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ నాయక్, వీరన్న నాయక్, దశరత్ నాయక్, సతీస్ నాయక్, లాలు నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూఇయర్ వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**- త్రీటౌన్ సీఐ అబ్బయ్య**

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, డిసెంబర్ 31న శనివారం రాత్రి ఎవరైనా చట్ట విరుద్ధమైన పనులు చేసినా, కొట్టుకున్నా, రోడ్లపై ఇబ్బందికరంగా ప్రవర్తించినా, ఇతరులకు అసౌకర్యం కలిగే విధంగా న్యూసెన్స్ చేసినా, టూ వీలర్ బైక్‌పై స్టంట్స్ చేసినా చర్యలు తీసుకుంటామని త్రీటౌన్ సీఐ అబ్బయ్య అన్నారు. పట్టణ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రోడ్లపై కేక్ కటింగ్, ఓపెన్ డ్రింకింగ్ లాంటివి చేయరాదని, పీఎస్ పరిధజలో ముఖ్యమైన అన్ని కూడళ్లలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు, డ్రంక్‌టెస్టులు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని, వాహనాలు జప్తు చేస్తామన్నారు.

## నేడు జేవీవీ మహాసభ

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*

జన విజ్ఞాన వేదిక జేవీవీ జిల్లా మహాసభను శనివారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ కన్వీనర్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య వెల్లడించారు. శుక్రవారం బస్టాండ్ సెంటర్‌లోని ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సైన్స్ అభివృద్ధి చెందుతున్నప్పటికీ ప్రజలు అజ్ఞానం వైపు మళ్లి అనేక సమస్యలు తెచ్చుకుంటున్నారని, దాన్ని దూరం చేసే చైతన్యాన్ని అందించేందుకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రావు, దస్తగిరి, భిక్కులాల్, మహ్మద్ ముస్తఫాలు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడకలకు గట్టి బందోబస్తు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**- చంద్రుగొండ ఎస్సై విజయలక్ష్మీ**

*చంద్రుగొండ, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



నూతన సంవత్సర వేడుకలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చంద్రుగొండ ఎస్సై విజయలక్ష్మీ తెలిపారు. కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, డీఎస్పీ వెంకటేశ్వరబాబు సూచనలతో మండలంలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చుంచుపల్లి సర్కిల్ పరిధిలోని సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో పికెట్లు 9 ఏర్పాటు చేశామని, 18 పోలీస్ పెట్రోలింగ్ పార్టీలతో నిరంతరం నిఘా , కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వైన్ షాపులు రాత్రి 12 గంటలకు పూర్తి క్లోజ్ చేయాలని, బార్ అండ్ రెస్టారెంట్‌లు రాత్రి ఒంటిగంటల ఖచ్చితంగా మూసివేయాలని, నిబంధనలు అతిక్రమించే వారిపైన చట్టప్రకారం చర్యలు, ఎటువంటి అపశృతులు దొర్లకుండా నిరంతర పోలీస్ గస్తీ ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్లపై విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా తిరగరాదని, బైక్ రేసింగ్‌లకు పాల్పడిన, సైలెన్సర్ లేని బైకులకు వింత వింత శబ్దాలు చేయరాదని, సెంటర్లలో కేక్ కటింగ్‌లు నిషేదం, నిబంధనలు అతిక్రమిస్తే చేసిన కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడమే కాకుండా విస్తృతంగా తనిఖీలు ఏర్పాటు, ఆంక్షలు అమలులో ఉన్నందున ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతి లేదని, అంతేకాకుండా సర్కిల్‌లో ఉన్న మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సీసీ కెమేరాలను నిత్యం గమనిస్తూ నిబంధనలు అతిక్రమించినా వారిపై నా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఎక్కడైనా న్యూసెన్స్ జరిగితే డయల్ 100కు కాల్ చేయాలని తెలియజేశారు.

## వసూలు చేసిన డబ్బులను లూటీ చేస్తే సహించం

**- సీపీఐ పక్ష నాయకుడు వై.శ్రీనివాసరెడ్డి**

*కొత్తగూడెం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*

కాంట్రాక్టర్లు మొదలు, కొందరు కౌన్సిలర్లు, చోటామోటా నాయకులు మున్సిపాలిటీలో వ్యాపార వర్గాలు, చిరు వ్యాపారుల నుంచి పన్నులు వసూలు చేసి జేబులు నింపుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించబోమని, ఈ అవినీతికర చర్యలను మున్సిపల్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు అడ్డుకోవాలని మున్సిపల్ సీపీఐ పక్ష నాయకుడు వై.శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని లేవనెత్తారు. పండుగల సీజన్‌లో కార్మికులను ఇబ్బందులకు పెట్టడం సరికాదని, తక్షణమే బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందని, లైట్ల మరమ్మతులు, లైట్ల ఏర్పాట్లకు రోజుల తరబడి జాప్యం చేయడంతో కాలనీలు అంధకారంలో మగ్గుతున్నాయని, ఇది అధికారుల నిర్లక్ష్యమా, సిబ్బంది నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు.

## నూతన సంవత్సర వేడుకలకు పటిష్ట బందోబస్తు

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు నూతన సంవత్సర వేడుకలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తగూడెం సబ్ డివిజనల్ పరిధిలోని 10 పోలీస్ స్టేషన్లలో 22 పికెట్‌లు ఏర్పాటు చేశామని, 35 పోలీస్ పెట్రోలింగ్ పార్టీలతో నిరంతరం నిఘా, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామాన్నరు. వైన్ షాపులు రాత్రి 12 గంటలకు పూర్తి క్లోజ్ చేయాలని, బార్ అండ్ రెస్టారెంట్‌లు రాత్రి ఒంటిగంటల ఖచ్చితంగా మూసివేయాలని, నిబంధనలు అతిక్రమించే వారిపైన చట్టప్రకారం చర్యలు, ఎటువంటి అపశృతులు దొర్లకుండా నిరంతర పోలీస్ గస్తీ ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్లపై విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా తిరగరాదని, బైక్ రేసింగ్‌లకు పాల్పడిన, సైలెన్సర్ లేని బైకులకు వింత వింత శబ్దాలు చేయరాదని, సెంటర్లలో కేక్ కటింగ్‌లు నిషేదం, నిబంధనలు అతిక్రమిస్తే చేసిన కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడమే కాకుండా విస్తృతంగా తనిఖీలు ఏర్పాటు, ఆంక్షలు అమలులో ఉన్నందున ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతి లేదని, అంతేకాకుండా సర్కిల్‌లో ఉన్న మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సీసీ కెమేరాలను నిత్యం గమనిస్తూ నిబంధనలు అతిక్రమించినా వారిపై నా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఎక్కడైనా న్యూసెన్స్ జరిగితే డయల్ 100కు కాల్ చేయాలని తెలియజేశారు.

## భాగ్యనగరంలో బలవన్మరణం

**- బతుకుదెరువు కోసం వెళ్లి... కానరానిలోకాలకు**

**- అయ్యన్నపాలెం గ్రామంలో విషాదఛాయలు**

*చంద్రుగొండ, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*

బతుకుదెరువు కోసం భాగ్యనగరం వెళ్లాడు... అక్కడ ఏదో ఒక పని చేసుకుంటూ భార్యా పిల్లల్ని పోషించుకుందాం... ఉపాధి కూడా దొరుకుతుంది... సాఫీగా జీవనం సాగిపోతుందిలే అనుకున్న సమయంలో విధి వక్రించింది.. భార్యాభర్తలిద్దరూ విడిపోయారు... మరలా కలిసిపోయారు.. అసలు విషయం ఏంటో కానీ తను మాత్రం తనువు చాలించేశాడు... ఇక తన బాధలకు ఒక్కటే ఒక మార్గం చావే అని నిర్ధారించుకున్నాడు... ఉరికి వేలాఢాడు... నిన్నమొన్నటి వరకు మనతో ఉన్న వాడు ఇప్పుడేంటి చనిపోయాడని చెప్తున్నారంటూ ఊరు ఊరంతా శోకసంద్రంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధించారు... యుక్త వయస్సులో ఉన్న కుమారుడిని పోగొట్టుకోవడంతో ఆ తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి...

చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన నారపోగు రాంబాబు (28) హైదరాబాద్‌లో మంగళవారం ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి... హైదరాబాద్‌లో బతుకు దెరువు కోసం అయ్యనపాలెం గ్రామానికి చెందిన నారపోగు రాంబాబు భార్య మౌనిక, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్‌లో గత మూడు నెలల క్రితం వెళ్లి జీవిస్తున్నారు. రాంబాబు డ్రైవర్‌గా , మౌనిక దుకాణంలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. నెల రోజులు మంచిగానే ఉన్న వారి కుటుంబంలో ఏమీ జరిగిందో ఏమో తెలియదు కానీ నెల రోజులు తర్వాత రాంబాబు తన సొంత గ్రామమైన అయనపాలెం వచ్చి తన తల్లిదండ్రుల వద్ద ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నాడు. భార్య మౌనిక మాత్రం హైదరాబాద్‌లోనే దుకాణంలో పనిచేస్తూ పిల్లలను పోషించుకుంటూ ఉంటుంది. ఈ క్రమంలో రెండు నెలల తర్వాత ఈ నెల 27వ తేదీన మంగళవారం రాత్రి భార్య వద్దకు బయల్దేరిన రాంబాబు 28వ తేదీన తాను నివాసం ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి భార్య పిల్లలతో ఉన్న రాంబాబు అదే రోజు రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో వారు ఉంటున్న ఇంటిపైన ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఉదయాన్నే చూసిన భార్య బోరున విలపించి జరిగిన విషయాన్ని తన అత్తామామలకు సమాచారం అందించడంతో హుటాహుటిన భాగ్యనగరం చేరుకున్న తల్లి రాములమ్మతో పాటు తండ్రి, బందువులు వెళ్లి చూడగా విగతజీవితగా ఉన్నాడు. అది చూసిన తల్లిదండ్రులు బోరును విలపించారు. దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో తల్లి రాములమ్మ ఫిర్యాదు చేయడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. అక్కడనుంచి రాంబాబు మృతదేహాన్ని తన స్వగ్రామం అయిన అయ్యన్నపాలెం తరలించి అంత్యక్రియలు నిర్వహజంచారు. రాంబాబు మృతదేహం శుక్రవారం అయనపాలెం చేరడంతో ఒక్కసారిగా గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.



# రామవరం పార్కు పేరు మార్పు ప్రతిపాదన వెంటనే విరమించుకోవాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:
పారిశ్రామిక ప్రాంతమైన రామవరం 6వ వార్డులో స్థానిక యువత వ్యాయామశాల కోసం ఏర్పాటు చేసుకున్న పార్కు గత మూడు దశాబ్దాల క్రితం దివంగత భారత దేశ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరున నెలకొల్పారని, ప్రస్తుతం స్వలాభం కోసం కొందరు దాని పేరు మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట కళ్లకు గంతలుకట్టుకొని ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన పార్కు అభివృద్ధి పనులను తన వ్యక్తిగత ఖాతాలో వేసుకొని రాజకీయంగా లబ్ధి పొందాలని ఎమ్మెల్యే వనమా , ఆయన అనుచరులు చూస్తున్నారని, వెంటనే దీన్ని విరమించుకోవాలని మండిపడ్డారు. సొంత డబ్బు ఖర్చు చేసి ప్రచారం చేసుకోవాలని, ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన పార్కుకు తన పేరుతో ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, వీరు నాయక్, బానవపల్లి కళ్యాణ్, ప్రవీణ్‌కుమార్, కోలా మల్లిక, కేతిని కుమారిలు పాల్గొన్నారు.




## ప్రధాని మోడీకి మాతృవియోగం

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:



దేశ ప్రధాని నరేంద్రమోడీ తల్లి హీరాబెన్ మోడీ శుక్రవారం మరణించారు. ఆమె మృతికి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాపా కృష్ణమోహన్, కనుకుంట్ల కుమార్‌లు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు., రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## అకిట్స్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

సుజాతనగర్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:



మండలంలోని వేపలగడ్డలో అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడ ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్‌లు పరిటాల చంద్రశేఖర్, నరసింహారావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. డైరెక్టర్‌లు మాట్లాడుతూ... విద్యార్థుల మధ్య సహృద్భావ వాతావరణం పెంపొందించిన కార్యక్రమం ఎంతగానో చేస్తుందన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు అవసరమైన సలహాలు అందిస్తూ తమ లక్ష్యసాధనకు కృషి చేసే విధంగా దిశా నిర్దేశం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీతారాం ప్రసాద్, సాంబశివరావు, ఏవో శ్రీకాంత్, పీఆర్‌వో రమేష్, హెచ్‌వోడీలు వెంకటేశ్వర్లు, బాబురావు, ఉపేందర్, మునీర్, కృష్ణమోహన్, రవికిరణ్, అస్మాత్ పాషా, అధ్యాపకులు లక్ష్పతి, ఆయూబ్, వెంకటేశ్వర్లు, ఉషారాణి, నాగమణి, భవానిలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు సజావుగా జరిగేలా పోలీసులకు సహకరించాలి

పాల్వంచ, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:



ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు సజావుగా జరుపుకునేందుకు విధంగా పోలీసులకు సహకరించాలని పాల్వంచ డివిజన్ ఎస్‌డీపీవో సత్యనారాయణ అన్నారు. సంతోషకరమైన వాతావరణంలో జరుపుకునే నూతన సంవత్సర వేడుకల్లో మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడి మీ కుటుంబాలలో విషాదం నింపే పరిస్థితి తీసుకొని రాకూండా ప్రతీ పౌరుడు బాధ్యతగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు., డిసెంబర్ 31న రాత్రి నిర్ణీత సమయంలోనే మద్యం దుకాణాలు, దాబాలు, బార్‌లు, రెస్టారెంట్‌లు, హోటళ్ళు మూసివేయాలని అన్నారు., ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెటింగ్, వాహన చోదకులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ర్యాలీలు, బాణసంచా పేలుడు నిషిద్ధమని అన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## యూసుఫ్ కుటుంబానికి రూ.52 వేలు నగదుఅందజేత

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో పనిచేస్తూ గత కొన్ని నెలల క్రితం గుండెపోటుతో మరణించిన ఎస్‌డీ యూసుఫ్ కుటుంబ సభ్యులకు సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగుల కంట్రిబ్యూషన్ ద్వారా కట్ చేసిన సోషల్ వెల్ఫేర్ ఫండ్ రూ.52,680 చెక్కును శుక్రవారం హెచ్‌వోడీ టి.శ్రీకాంత్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌ల చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఎండీ సత్తార్‌పాషా, శంకర్, అనీల్, ఉపేందర్‌బాబు, పొదిలి శ్రీనివాసరావు, అల్లి విల్సన్, నాయకులు, ఉద్యోగులు, కేవీ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్, పీఆర్‌సీ రెడ్డి, వేణుగోపాల్, సలిగంటి శ్రీనివాస్, కొప్పుల కుమార్, దుర్గాప్రసాద్, ఖాజాపాషా, ఐమన్స్ పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం

పాల్వంచ క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:
పాల్వంచ మండలంలోని రాజీవ్‌నగర్ కాలనీ నర్సంపేట గ్రామానికి చెందిన ఉంగమ్మ అనే గర్భిణి పురిటి నొప్పులతో బాధపడుతూ ఇంటి వద్ద నుంచి పాల్వంచ సీహెచ్‌సీకి అంబులెన్స్ ద్వారా తరలిస్తున్నారు. ఈ క్రమంలో నొప్పులు ఎక్కువ కావడంతో మార్గమధ్యలో అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవించింది. ఈఎంటీ కైక, పైలెట్ శరత్‌చంద్రలు ఉంగమ్మకు అంబులెన్స్‌లోనే ప్రసవం చేయించారు. పండంటి మంగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు.



## హీరాబెన్ మోడీ మృతికి సంతాపం తెలిపిన జలగం

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:



భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ తల్లి హీరాబెన్ మోడీ మృతికి మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు సంతాపం ప్రకటించారు. ఆమె ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. ప్రధాని మోడీకి జలగం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు

**- సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమాకాంత్**

లక్ష్మీదేవిపల్లి/చుంచుపల్లి/సుజాతనగర్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:
నూతన సంవత్సర వేడుకలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చుంచుపల్లి సర్కిల్ సీఐ రమాకాంత్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, డీఎస్పీ వెంకటేశ్వరబాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చుంచుపల్లి సర్కిల్ పరిధిలోని సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో పికెట్లు 9 ఏర్పాటు చేశామని, 18 పోలీస్ పెట్రోలింగ్ పార్టీలతో నిరంతరం నిఘా , కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వైన్ షాపులు రాత్రి 12 గంటలకు పూర్తి క్లోజ్ చేయాలని, బార్ అండ్ రెస్టారెంట్‌లు రాత్రి ఒంటిగంటల ఖచ్చితంగా మూసివేయాలని, నిబంధనలు అతిక్రమించే వారిపైన చట్టప్రకారం చర్యలు, ఎటువంటి అపశృతులు దొర్లకుండా నిరంతర పోలీస్ గస్తీ ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్లపై విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా తిరగరాదని, బైక్ రేసింగ్‌లకు పాల్పడిన, సైలెన్సర్ లేని బైకులకు వింత వింత శబ్దాలు చేయరాదని, సెంటర్లలో కేక్ కటింగ్‌లు నిషేదం, నిబంధనలు



అతిక్రమిస్తే చేసిన కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడమే కాకుండా విస్తృతంగా తనిఖీలు ఏర్పాటు, ఆంక్షలు అమలులో ఉన్నందున ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతి లేదని, అంతేకాకుండా సర్కిల్‌లో ఉన్న మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను నిత్యం గమనిస్తూ నిబంధనలు అతిక్రమించినా వారిపై నా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఎక్కడైనా న్యూసెన్స్ జరిగితే డయల్ 100కు కాల్ చేయాలని తెలియజేశారు.

## అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:
తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో, అదే విధంగా కంటి వెలుగు లాంటి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో అర్హత ఉన్న దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించి వారిని ప్రోత్సహించాలని టీవీపీఎస్ అధ్యక్షుడు గుండవనేని సతీష్ కోరారు. రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావును హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో జన్ను రాజు పాల్గొన్నారు.



# ప్రజలకు “ఆధార్” అవస్థలు

- ఆధార్ అప్‌డేట్ కోసం రోజుల తరబడి నిరీక్షణ
- నవీకరణకు ఇతర ప్రాంతాలకు వెలుతున్న వైనం
- మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

కరకగూడెం,ప్రభాతవార్త:

కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాల పథకాలకు సబ్సిడీ పొందాలన్న బ్యాంకుల్లో ఖాతా,పాన్‌కార్డు తీసుకోవాలన్నా పాస్‌పోర్టు దరఖాస్తు చేయాలన్నా ఆధార్‌కార్డు తప్పని సరిగా మారింది.ఈ నేపధ్యంలో యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతి ఒక్కరు ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది.ఆధార్ కార్డులో చిరునామా మార్పు,తప్పులను సరిచేసుకు నేందుకు ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ఓ వైపు ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదు.పలు కేంద్రాల వద్ద సర్వర్లు మొరాయిస్తుండటంతో వృద్దులు, పిల్లలు, వికలాంగులు కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు నెలకుంటున్నాయి. అవసరాన్ని అసరాగా చేసుకున్న కొన్ని ప్రైవేటు ఆధార్ కేంద్రాల నిర్వాహకులు అక్రమ దందాకు తెరలేపారు. సాధారణంగా రూ.50 నుంచి రూ.100 వసూలు చేయాల్సి ఉండగా,అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. కరకగూడెం నూతన మండలంగా ఆవిర్భవించి 4 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేదు.ఆధార్ కార్డుల నవీకరణ తదితర సేవలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది.

**కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు**

కరకగూడెం మండలంలో దాదపు 17 వేల మంది జనాబా ఉన్నారు.మండలంలో ఆధార్ కేంద్రం లేక వారు పిల్లాపాపలతో కలిసి 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఆధార్‌ను నవీకరించుకోవాల్సి వస్తుంది.ఒక్కో కుటుంబం వారికి రెండు,నుంచి నాలుగు దరఖాస్తులు కావల్సి వస్తుంది. వారు పనులు వదులుకొని ఇతర మండలాలోని ఆధార్ కేంద్రాల వద్ద ప్రదక్షనలు చేస్తున్నారు.పనులు మానుకొని ఆధార్ కేంద్రాలకు వెళ్లి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోంది.రెక్కాడితే గాని డొక్కాడని వారు రోజుల తరబడి ఒక్కక్కొరికి రోజుకు 80 రూపాయలు ఆటో చార్జీలు పెట్టుకొని ఆధార్ కేంద్రాల ఎదుట పడిగాపులు కాస్తున్నారు.రెండు మండలాలకు చెందినవారు ఒకేచోట ఆదార్ నవీకరణ చేయాల్సి వస్తుండంతో కేంద్రాల వద్ద తోపులాట జరుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి మండలానికి ఒక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వల్ల మండలానికి ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయ లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి**
**సూర లింగయ్య బట్టుపల్లి గ్రామం**



మండలంలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు బాగా ఇబ్బంది పడుతు న్నారు సూర లింగయ్య మాది భట్టుపల్లి గ్రామం నేను నాభార్య రోజు కూలిపనికి వెళుతాం. ఆధార్ అప్‌డేట్ కోసం పని మానుకొని మూడురోజుల నుండి బయ్యారం క్రాస్ రోడ్డు వెలుతున్నాము.జనాభ ఎక్కువగా ఉండటంతో పనితొందరగా కావడం లేదు. ఒక్కొక్కరికి పోను,రాను 80 రూపాయలు చార్జీలు అవుతున్నాయి.నాలాంటి వారు ఎంతో మంది చాలా ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి కరకగూడెంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి.

**కేంద్రం లేక చాలా ఇబ్బంది పడుతున్నాం**
**మొగిలయ్య అనంతారం గ్రామం**



ఆధార్ కార్డు అప్‌డేట్ చేసు కోవాలని చెబుతున్నారు. మాది అనంతారం గ్రామం ఆధార్ కేంద్రం వద్దకు వెళ్లాలంటే 30 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుంది.నా ఆరోగ్యం బాగోలేదు అక్కడికి వెళితే రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తుంది అధికారులు, పాలకులు స్పందించి కరకగూడెంలో అధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి.

# పీకేఓసీకి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు రావడం హర్షనీయం

- ఇదేస్ఫూర్తిని కొనసాగించాలి
- మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:



సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకతలో మణుగూరు ఏరియా పీకేఓసీ గని వరుసగా రెండవసారి కూడా వార్షిక ఉపరితల గనుల అత్యంత ప్రతిష్టాత్మక బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును అందుకోవడం హర్షనీయమని, ఇదే విధంగా భారీ యంత్రాల పనిగంటల వినియోగం ఉత్పత్తి ఉత్పాదకతలలో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం పీకేఓసీ గని ఆవరణలో కార్మికుల అభినందన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులు, అధికారులు, సూపర్వైజర్లు సమిష్టికృషి ఫలితమే ఈ విజయమన్నారు. ఇదే స్ఫూర్తితో 2022-23 వార్షిక ఉత్పత్తి లక్ష్యసాధనలో రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రైవేటు సంస్థలకు ధీటుగా ప్రభుత్వ రంగ సంస్థలు కూడా పనిచేస్తాయని నిరూపించినప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సింగరేణి సంస్థ బాగుంటేనే అందరం బాగుంటామనే విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించి పనిచేయాలని పారిశ్రామిక సంబంధాలు మరింత మెరుగుపరచడంలో కూడా అందరూ సహకరించాలన్నారు. గని కార్మికులకు పని పరిస్థితులు కల్పించడం అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానని ఇప్పటికే రోడ్ల మరమ్మత్తులు, బ్లాస్టింగ్‌పై పూర్తిస్థాయి దృష్టి పెట్టానని, భారీ యంత్రాల పనిగంటలు పెంచడం ద్వారా ఏరియాకు సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తామని అందుకు అందరి సహకారం కావాలని ఆయన కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో కూడా తన పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి తప్పకుండా సహకారం అందిస్తానన్నారు. లక్ష్యాల సాధనలో చక్కని సహకారం అందిస్తున్న గుర్తింపు సంగంతో పాటు ఇతర కార్మిక సంఘాలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, ఏరియా గుర్తింపు సంఘం నాయకులు వి.ప్రభాకర్‌రావు, ప్రాజెక్టు మేనేజర్ రాముడు, ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, ఎస్‌వోఎంలు దండమూడి రాంబాబు, దేవసాని శ్రీనివాసరావు, రక్షణ అధికారి ఎం.లింగబాబు, అధికారులు ఎం.నరసింహారావు, భూక్యా రామదాసు, దాసరి రాజశేఖర్, దావులూరి శ్రీనివాస్, పి.సాయినాథ్, కె.సుదర్శన్‌రెడ్డి, వి.రాజారావు, రాజ్‌కుమార్, మాదాసి శ్రీనివాస్, శివకుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఉత్సవాలకు ఏపీజీవీబీ బ్యాంకు విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ముక్కోటి ఉత్సవాలకు శనివారం ఏపీజీవీబీ బ్యాంకు ఆర్ఎం ఉదయ్‌కుమార్ బ్యాంకు తరుపున రూ.50,516లు విరాళంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీకు అందజేశారు.



# సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషిచేస్తా

- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:



పినపాక నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషిచేస్తానని రాష్ట్రప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్‌లో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# మణుగూరులో పలు విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:



మణుగూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్‌సార్, వంగవీటి మోహన్‌రంగ విగ్రహాల ఏర్పాటు కోసం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, మండల రెడ్డి సమాఖ్య, మున్నూరుకాపు సంఘం, విశ్వబ్రాంహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి పాస్‌ల విషయంలో జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తే ఆందోళన తప్పదు

-టియూడబ్ల్యూజే(ఐజేయూ)

భద్రాచలం, ప్రభాతవార్త :

2023 జనవరి 1,2 తేదీలలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగు తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం కవరేజ్ నిమిత్తం విలేకరులకు ఐఅండ్ పీఆర్ శాఖ ఇచ్చేపాస్‌ల విషయంలో జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేస్తే ఆందోళన చేయాల్సి ఉంటుందని డీపీఆర్‌వో శ్రీనివాస్‌ని టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యదర్శి మొబగాపు ఆనంద్‌కుమార్, భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు తోకల నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పాస్‌లు ముందుగానే ఇవ్వకుండా తెప్పోత్సవం రోజు సాయంత్రం వరకు తిప్పుకుని విలేకరులను ఇబ్బందులకు గురిచేస్తూ వారి ఇష్టం వచ్చినప్పుడు పాస్‌లు ఇవ్వడం పరిపాటిగా మారిందని అన్నారు.ఈ సంవత్సరం తెప్పోత్సవానికి ఒక రోజు ముందుగానే పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక నిబంధన లేకుండా కొందరికి రెండు, మరికొందరికి 3,4,5 పాస్‌లను మంజూరు చేయడాన్ని యూనియన్ ఖండించింది. ఐఅండ్‌పీఆర్ శాఖ అధికారులు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే ఉత్తర ద్వారం దగ్గరే ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# కార్పొరేటర్లతో, నాయకులతో, కార్యకర్తలతో సన్నాహక సమావేశం

ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త : రాష్ట్ర రవణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు వాడవాడ పువ్వాడ కార్యక్రమానికి సంబంధించి కార్పొరేటర్లతో, నాయకులతో, కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. 2023జనవరి 1వ తేదీ నుండి డివిజన్‌లో పలు సమస్యలను తక్షణ పరిష్కారం కోసం అధికారులను వెంట పెట్టుకొని మంత్రి అజయ్‌కుమార్ వాడవాడ పర్యటించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేరుగా మంత్రి ప్రజలను కలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్‌జేపీ కృష్ణ, కార్పొరేటర్ కమర్తపు మురళి, మంత్రి పీఏ రవికిరణ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, కార్పొరేటర్లు, నగర కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## కాల్వలు, రోడ్ల నిర్మాణాలు పరిశీలన

ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :



మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అదికారులతో 41వ డివిజన్‌లో పర్యటించి అక్కడ నిర్మాణంలో ఉన్నటువంటి కాల్వలు రోడ్ల నిర్మాణలను శుక్రవారం పరిశీలించారు. రోడ్డు పూర్తి అయ్యి కాల్వ నిర్మాణానికి వీలు లేకుండా నిర్మించినటువంటి ప్రహారీ గోడలనీ ఎంక్వయిరీ చేసి తొలగించవల్సిందిగా కౌతాలింగ్ అధికారులను ఆదేశించారు. వాటిని తొలగించిన తర్వాత తొందరగా కాల్వ నిర్మాణం చేపట్టవల్సిందిగా ఇంజనీర్ అధికారులను ఆదేశించారు. 43వ డివిజన్‌లో పర్యటించి మిషన్ భగీరథ నీళ్ళు లీకేజీల్ని పరిశీలించారు. అవి లీక్ అవ్వకుండా మరమ్మత్తులు చేయవల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీసీ వసుంధర, సంతోష్‌కుమార్, డీఈ స్వరూపరాణి, నవ్యజ్యోతి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన స్నేహబంధం అవసరం

## త్రివేణిలో భాగస్వామ్య దినోత్సవం

ఖమ్మం విద్యావిబాగం, డిసెంబర్ 30, ప్రభాతవార్త : సంతోషం అనేది మీరు కనుగొన్నప్పుడు కాదు, మీరు దానిని ఇతరులతో పంచుకున్నప్పుడు అని, పసి హృదయాల్లో భాగస్వామ్యం భావాన్ని ప్రేరిపించే విధానంలో భాగంగా తమ పాఠశాలలో పేరింగ్ డేని నిర్వహించినట్లు పాఠశాలల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి శుక్రవారం తెలిపారు. ఈ సందర్బంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... పిల్లలకు చిన్న వయస్సులోనే మంచి విలువల పొందేందుకు, పంచుకోవడంలో ఉన్న ఆనందాన్ని తెలుసుకోవడానికి, బాధ్యతయుతమైన శ్రద్ధ గల పౌరులుగా తీర్చిదిద్దటంలో తమ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. అలాంటి విలువలతో కూడిన కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు తమతో పాటు తెచ్చిన వివిధ రకాల తినుబండారాలను, పండ్లను తమ తోటి స్నేహితులతో పంచుకొని, ఆనందంగా గడిపారు. త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల అధిపతి వై వెంకటేశ్వరరావు, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, అకాడమిక్ ఇన్‌చార్జీ ముస్తాఫా, ఐఐటీ ఇన్‌చార్జీ అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జీ చార్లెస్, ట్రాన్స్‌ఫోర్ట్ ఇన్‌చార్జి సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సత్ ప్రవర్తనలో మెలగాలి

## యంబీఏ విద్యార్థుల ప్రేషర్స్‌లో

## ఎస్‌బిఐటీ చైర్మన్ గుండాల కృష్ణ

ఖమ్మం విద్యావిబాగం, డిసెంబర్ 30, ప్రభాతవార్త : విద్యార్థులు సమాజంలో సత్‌ప్రవర్తనతో మెలగాలని ఎస్‌బిఐటీ చైర్మన్ గుండాల కృష్ణ శుక్రవారం పేర్కొన్నారు. ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థుల పరిచయ (ప్రేషర్స్‌పార్టీ) కార్యక్రమం కళాశాల ఆవరణలో ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్బంగా ఆర్‌జేసీ కృష్ణ మాట్లాడుతూ.... ఎంబీఏ విద్యార్థులు వారి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికతో ముందుకు సాగితే జీవితంలో విజయం సాధించవచ్చునని అన్నారు. కొత్త ప్రాజెక్టులతో వ్యాపారాలు ప్రారంభమైతే అవి ఎస్‌బిఐటీ విద్యార్థుల వే అయ్యేలా తయారు కావాలన్నారు. మంచి స్నేహితులను ఎంచుకొని తల్లిదండ్రుల, అధ్యాపకుల సలహాలు, సూచనలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. విద్యార్థుల లక్ష్యసాధనలో జీవితంలో ఒక్కసారి ఫెయిల్ అయినంత మాత్రాన బాధపడాల్సిన అవరసంర లేదన్నారు. తొలుత అపజయం పొంది తమను తాము మార్చుకుంటు ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారు ఎంతో మంది ఉన్నారన్నారు. విద్యార్థులు వారి లక్ష్యానికి అనుగుణంగా ప్రణాశికతో ముందుకు సాగుతూ విజయ తీరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రి, ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా॥ గంధం శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్లు డా॥ ఎవివి శివప్రసాద్, జి సుభాష్‌చందర్, జి ప్రవీణ్కఉమార్, డా॥ రవీంద్రబాబు, అధ్యాపకులు డా॥ పి రామకృష్ణ, ఎం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# నమ్మకానికి వజ్ర కెరటం హర్షిని

## అల్లిక వెంకటేశ్వర్లు యాదవ్

ఖమ్మం, డిసెంబర్ 30, ప్రభాతవార్త : హర్సిని ఇన్ఫరా డెవలపర్స్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ అట్టహాసంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా హర్షిణీ డెవలపర్స్ చైర్మన్, బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా॥ అల్లిక వెంకటేశ్వరరావు హర్షిణీ డెవలపర్స్ నూతన క్యాలెండర్ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో డా॥ అల్లిక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... హర్షిణీ డెవలపర్స్ నమ్మకానికి నిబద్ధతకు వజ్రకేరటం అన్నారు. గత 10 సంవత్సరాల కాలం నుండి హర్షిణీ డెవలపర్స్ సంస్థను ఆదరిస్తూ ఎన్నో విజయాలకు కారణమైనటువంటి కస్టమర్ మిత్రులకు మార్కెటింగ్ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఇప్పటిలాగే ఎప్పటికీ కూడా కస్టమర్ల ఆప్యాయతను నమ్మకాన్ని కచ్చితంగా నిలబెట్టుకుంటామని భవిష్యత్తులో కూడా కస్టమర్లు మార్కెటింగ్ మిత్రులు హర్షిణీ డెవలపర్స్ సంస్థను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అతిథిగా గూడూరుపడు ఎంపీటీసీ హర్షిణీ డెవలపర్స్ ఎండి అల్లిక వెంకటరమణ, సంస్థ సెల్స్ డైరెక్టర్ టేకుల సులోదర్, కొంగర రమేష్, గోవర్ధన్, సాయన్న, యువి మధు, కృష్ణయ్య వెంకన్న, రవికుమార్, అస్లాం, బ్రాంచ్ మేనేజర్లు అనిల్‌కుమార్, నవీన్, శివ, ప్రభుదాస్, మార్కెటింగ్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



# పినపాక ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్

## -టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన విప్ రేగా

పినపాక, ప్రభాతవార్త : జనవరి 6 నుండి 9వ తేదీ వరకు మండల పరిధిలోని ఈ బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పెట్రోల్ బంక్ ఎదురుగా పినపాక మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తోట గంగాధర్ తెలిపారు. నియోజకవర్గ స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ బ్రోచర్‌ను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ .. పినపాక ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, జనవరి 6 నుండి 9వ తేదీ వరకు ఈ బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పెట్రోల్ బంక్ ఎదురుగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పినపాక నియోజకవర్గం నుండి 7 మండలాల క్రీడాకారులు పాల్గొని ఎంట్రీలు చేసుకోవచ్చని తెలిపారు. టోర్నీకి సంబందించిన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు 9133775519, 9390988081, 7989758550, 8096413311 నెంబర్లను సంప్రదించాలని కోరారు. టోర్నీ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమానికి టిఆర్వీకేఎస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్, యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చారుగుండ్ల రమేష్, పినపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు, బిటిపిఎస్ టీఆర్వీకేఎస్ అధ్యక్షుడు సాధిక్‌పాషా, నాయకులు దార్ల సతీష్, పినపాక మండల ప్రెస్‌క్లబ్ సభ్యుడు బొగ్గం రమేష్, ప్రెస్‌క్లబ్ ట్రెజరర్ గంగాధర్‌రెడ్డి, సభ్యులు బృహస్పతి, క్లాసిక్ రామకృష్ణ, స్థానిక టిఆర్వీకేఎస్ యూనియర్ నాయకులు పాల్గొన్నారు.






# యువతను క్రీడాల్లో ప్రోత్సహించేందుకే క్రీడాప్రాంగణాలు

**- ప్రతిపల్లె, పట్టణంలో ప్రకృతి వనాలు**

**- మణుగూరు మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన ప్రభుత్వవిప్ రేగా**



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:*

యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకే క్రీడాప్రాంగణాలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిందని, ప్రతి పల్లెలో, పట్టణంలో ఏర్పాటుచేసిన ప్రకృతివనాలు పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తున్నాయని రాష్ట్రప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మున్సిపాలిటీలోని శివలింగాపురం బృహత్ పట్టణ ప్రకృతి వనం, వైకుంఠధామం, మణుగూరు ఏరియా గ్రౌండ్, శేషగిరి నగర్‌లోని తెలంగాణ క్రీడాప్రాంగణాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పల్లెల్లో పట్టణాలలో పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెరిగిందన్నారు. పల్లెలు, పట్టణాలు కళకళలాడుతున్నాయని, ప్రజానీకానికి ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తున్నాయన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడారంగానికి రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ మురళీ, మండల, పట్టణ బీఆర్ఎస్పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, కత్తి రాము, వేముల లక్ష్మయ్య, సృజన్, బోశెట్టి రవి, సాగర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేదవైద్య శిబిరం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రఘునాధపాలెం గ్రామంలో కరకగూడెం ఆయుర్వేద వైద్యులు డా.సిహెచ్ కుమారస్వామి ఆద్వర్యంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.120 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నర్సింహారావు,ఎఎన్ఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## పీఎంఈజీపీపై అవగాహన సదస్సు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:*



ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపీ)పై శుక్రవారం స్థానిక పద్మశాలీభవన్ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఖాధీ, గ్రామీణ పరిశ్రమల మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రాంతీయ అధికారి గూగులోత్ సైదా అవగాహన కల్పించారు. యువతీ, యువకులను ప్రోత్సహించేందుకు పీఎంఈజీపీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం కింద రూ.20లక్షల నుంచి రూ.50లక్షల వరకు పరిశ్రమల స్థాపనకు రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఈ వాటా కింద జనరల్ కేటగిరీ వారికి 10శాతం ఇతర కేటగిరీ కింద 5శాతం, మహిళలు, బహీనవర్గాల వారు పెట్టుబడి పెట్టవలసి ఉంటుందన్నారు. ఈ రుణం ద్వారా ప్రాజెక్టు స్థాపించి 15శాతం నుంచి 35శాతం వరకు ప్రభుత్వ సబ్సిడీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జె.సీతారామ్‌నాయక్, వి.రామిరెడ్డి, పవన్, రాములునాయక్, సీతారాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్స్ కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని సింగరేణి కంపెనీ క్వార్టర్స్ ఎలాంట్‌మెంట్ ప్రక్రియకు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. పీవీకాలనీలో ఖాళీగా ఉన్న ఎంసీ క్వార్టర్ల కోసం 75మంది ఉద్యోగులు ధరఖాస్తు చేసుకోగా.. కౌన్సిలింగ్ నిర్వహించినట్లు, 50మంది ఉద్యోగులు చేంజ్ఆఫ్‌క్వార్టర్ల కౌన్సిలింగ్‌లో పాల్గొన్నారని ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు డి.వీరభద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీగార్డులకు ఉచితవైద్యం అందజేయాలి

**- ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఎస్వోటూ జీఎంకు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:*

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఉచితంగా వైద్యం అందించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ అనుబంధ మణుగూరు బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం బ్రాంచి కార్యదర్శి ఎండీ.గౌడ్ మాట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె నిర్వహించారని, అందులో ప్రధానంగా సెక్యూరిటీ గార్డులకు ఉచిత ప్రాథమిక, ముందస్తు వైద్యపరీక్షలు నిర్వహిస్తామని సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాల జేఏసీకి హామీ ఇచ్చిందన్నారు. కావున సింగరేణి యాజమాన్యం తక్షణమే సింగరేణి ప్రవేటు సెక్యూరిటీ గార్డులకు చితంగా మెడికల్, వీటీసీ నిర్వహించాలని, సొంత ఖర్చులతో వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి రియంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని ఆయన యాజమాన్యనికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు జే.యాకయ్య, సంజీవరెడ్డి, కృష్ణప్రసాద్, రాజ్‌కొమరయ్య, శంకర్, సుజిత్‌పాల్, బానోత్ రవి పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థలో ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి

**- ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:*




సింగరేణి సంస్థలో జరుగుతున్న ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఐఎన్‌టీయూసీ పోరాటం చేస్తుందని, ఈ పోరాటానికి కార్మికులందరూ మద్దతు తెలియజేయాలని ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం కొండాపురం మైన్ వద్ద ఆ సంఘం వైస్ ప్రెసిడెంట్ వెలగపల్లి జాన్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేసేందుకు కార్మికులంతా ఐఎన్‌టీయూసీని బలపరిచి ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు జి.సంజీవరెడ్డి, బి.జనక్ ప్రసాద్, టి.పెదనాగయ్య, ఎం.శ్రీను, రామకృష్ణ, బాలకృష్ణ, ముక్తేశ్వరరావు, పి.శ్రీనుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూఇయర్ వేడుకలపై మణుగూరు పోలీసుల ఆంక్షలు

**- హద్దు మీరితే కఠిన చర్యలే**

**-వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

**-సిఐ.ముత్యం రమేష్**

*మణుగూరు రూరల్,డిసెంబర్ 30 ప్రభాతవార్త:*



మండల ప్రజలు న్యూఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని మణుగూరు సిఐ.ముత్యం రమేష్,ఎస్సై రాజ్‌కుమార్‌లు హెచ్చరించారు. ప్రమాదాలకు దూరంగా ఉంటూ పోలీసుల సూచనలు పాటించాలని,బహిరంగ ప్రదేశాల్లో మద్యం,సేవించడం,కేకులు కట్ చేస్తూ రోడ్లపై హడావిడి చేయడం లాంటి చర్యలు కుదరవన్నారు. రాత్రి 10గంటల నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్,స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓవర్ స్పీడ్,మద్యం మత్తులో వాహనాలు నడిపితే చర్యలు తప్పవని,డీజేలు,మైకులు ఉపయోగించరాదని, బాణసంచా నిషేధించామని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రజలకు భంగం కలిగించే లేదా వర్గాల ప్రజల మధ్య విద్వేషాన్ని సృష్టించేలా మతపరమైన మనోభావాలను దెబ్బతీసే ఏదైనా చర్యలో పాల్గొన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 31ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించుకుని ఎవరికి ఎలాంటి హాని జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మణుగూరు పోలీసులు సిఐ.ముత్యం రమేష్,ఎస్సై రాజ్‌కుమార్‌లు కోరారు.

# ఆరోగ్య తెలంగాణ నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఆరోగ్య తెలంగాణను నిర్మించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు మండలంలో కొత్తగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇల్లెందు మండలం వడ్డుగూడెం, నిజాంపేట, మొండితోగు, 21 పిట్ ఏరియా, రొంపేడు, కొమ్ముగూడెం గ్రామాల్లో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు ప్రతి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు సమకూరాయన్నారు. రాష్ట్రంలో వైద్యం కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. పేద ప్రజలకు వైద్య సదుపాయం అందుబాటులో ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రారంభ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం రమేష్, మండల కన్వీనర్ ఖమ్మంపాటి రేణుక, కోఆప్షన్ సభ్యుడు ఘాజి వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షునిగా దేవరాజ్‌గౌడ్

*నెల్లికుదురు(ఇనుగుర్తి), డిసెంబర్30, ప్రభాతవార్త:*



నూతనంగా ఏర్పాటైన మండలం ఇనుగుర్తి బీజేపీ మండల అధ్యక్షునిగా మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన పంజాల దేవరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రాంచంద్రారావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ బలోపేతానికి విశేష కృషిచేసినందుకు సేవలను గుర్తించి మండల అధ్యక్షునిగా ఎంపిక చేశామన్నారు. ఈ సందర్భంగా దేవరాజ్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి రెట్టింపు కృషి చేస్తానని, అధ్యక్ష పదవి ఇచ్చిన జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తనకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శులు వల్లభు వెంకటేశ్వర్లు, చిలుపురి వెంకన్నకు, రాష్ట్ర ఎఫ్.ఇ.వొ కన్వీనర్ కాలేరు నేతాజీ, జాటోతు హుస్సేన్‌నాయక్‌లకు, అసెంబ్లీ కన్వీనర్ మోసంగి మురళి, నెల్లికుదురు మండల అధ్యక్షుడు కారుపోతుల చంద్రమౌళి గౌడ్, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బైరి నరేష్‌ను అరెస్ట్ చేయాలి



*నెల్లికుదురు,డిసెంబర్30,ప్రభాతవార్త:*

అయ్యప్పస్వాముల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని గురుస్వాములు గుండు రమేష్, మద్దెల కరుణకార్, సుధాకర్, మిట్యాతండా సర్పంచ్ నరేష్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు అయ్యప్పస్వాములతో కలసి మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ముత్యాలమ్మగుడి సెంటర్ వద్ద తొర్రూరు-కేసముద్రం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పవిత్రమైన దీక్ష చేపట్టిన అయ్యప్పస్వాముల పట్ల నరేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.వెంటనే ఆ దుండగుడిని అరెస్ట్ చేసి పీడీయాక్టు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు మండలంలోని వివిధ గ్రామాలలో స్వాములు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాలధరించిన స్వాములు చెడుపాక శ్రీనివాస్, శ్రీధర్, సాయి, మణికంఠస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఉద్యమస్పూర్తిని కొనసాగిస్తాం

*నెహ్రూసెంటర్, డిసెంబర్ 30,ప్రభాతవార్త:*

స్వాతంత్ర ఉద్యమ వీరుడు భగత్‌సింగ్ ఉద్యమస్పూర్తితో 53ఏండ్ల ఉద్యమ ప్రస్థానంతో నూతన జాతీయ విద్యావిదానాన్ని తిప్పికొడుతామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెలోతో సాయికుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొలెపాక వెంకన్న, బానోత్ సింహాద్రి, కడాని ప్రవీణ్, లక్ష్మణ్, రాజేష్, విష్ణు, మనోజ్, తరుణ్, తందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నరేష్‌పై పీడియాక్టు పెట్టాలి



*మహబూబాబాద్, డిసెంబర్30, ప్రభాతవార్త:*

హిందు దేవుళ్ళు అయిన శివుడు, విష్ణుమూర్తి, అయ్యప్ప స్వాములు, ఇతర దేవతామూర్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను అరెస్ట్ చేసి వెంటనే పీడియాక్టు నమోదు చేయాలని విశ్వహిందుపరిషత్ భజరంగ్‌ధళ్ మాహబూబాబాద్ మండల కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణ పోలిస్‌స్టేషన్ నందు భజరంగ్‌దళ్ సభ్యులు సీఐ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న స్వాములపై బైరి నరేష్ అనుచితవ్యాఖ్యలు చేయడం సరికాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ఉపేందర్‌నర్సింహరావు, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు దార హిందుభారతి, రాముయాదవ్,మహేష్, రోహిత్, కృష్ణమోహన్,రాహుల్, వరుణ్, సిహెచ్ సాయి, వినయ్, నరేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంఘర్షణ యాత్రను జయప్రదం చేయాలి



*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా ఆటో, టాక్సీ పాఠశాలల బస్సులు, తదితర వాటిలలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న కార్మికుల సంక్షేమం కోరుతూ జనవరి 3న జరిగే రవాణ రంగా కార్మికుల సంఘర్షణ యాత్రను జయప్రదం చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగం దొరుకని పరిస్థితుల్లో స్వయం ఉపాధి కోసం రవాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం పట్ల పాలకులకు ఏమాత్రం శ్రద్ధ లేదని విమర్శించారు.

సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా వివిధ రకాల వేదింపులకు గురిచేస్తున్నారని, రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పెంచిన జరిమానాలను తగ్గించాలని, కార్మికులకు ప్రత్యేక అడ్డాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాడిపెల్లి శ్యాం, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, అజాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందులో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహాసభ



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఇల్లెందు డివిజన్ మహాసభ శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించారు. ఈ మహాసభకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ పాల్గొన్నారు. గత ఏబై ఏళ్లుగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడేది ఐజేయూనేని అన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన సౌకర్యాలను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం లాగేసుకుంటుందని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, ఇళ్ల స్థలాలపై ప్రభుత్వంపై వత్తిడి పెంచేందుకు రాష్ట్ర స్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇల్లెందు డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుద్దుకూరి సుమంత్, ప్రధాన కార్యదర్శి పాషా, ఉపాధ్యక్షులు ప్రభాకర్, శ్రావణ్ బిక్షం, సహాయ కార్యదర్శులు సూర్య, మహేష్, శ్రావణ్‌రెడ్డి, కోశాధికారి రామారావు, మరో 13 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు దుద్దుకూరి రామారావు, రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, కనుకు వెంకటేశ్వర్లు, ఏర్పుల సుధాకర్, తోకల నాగేశ్వరరావు, శ్రీనివాస్, వీరమోహన్, రమణలు పాల్గొన్నారు.

## పురపాలకంలో అమరవీరుల స్థూపం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందులో అమరవీరుల స్థూపం ఏర్పాటుకు ఇల్లెందు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు 25 అంశాలను ఎజెండాగా ప్రవేశపెట్టి ఆమోదం తెలిపింది. పాలకవర్గంలో మొత్తం 24 మంది కౌన్సిలర్‌లకుగాను సమావేశానాకి 14 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. కౌన్సిల్‌లో ప్రవేశపెట్టి మొత్తం 25 అంశాలకు సంబందించి కౌన్సిల్ ఆమోద ముద్రవేసినట్లు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఎజెండాలో ఆమోదించిన ముఖ్యమైనవి ఇల్లెందు పురపాలకంలో తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లేని పక్షంలో టెండర్ రద్దుచేయడం, బహిరంగ వేళం ద్వారా పురుపాలక సంఘం వారు నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ వేళం ద్వారా కిరాయికి ఇవ్వాలని, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా కోర్టు ఆవరణలో, 19వ వార్డు గోవింద్ సెంటర్‌లో మూత్రశాలలను నిర్మించాలని, డీఆర్‌సీసీ వర్మి కంపోస్టు యార్డ్ నందు నిఘా కెమోరాలను ఏర్పాటు చేయడం, సెంట్రల్ లైటింగ్ ఎల్ఈడీ స్ట్రిప్పుల మరమ్మతులు చేయాలని తీర్మాణించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అంకుశ్‌షావళి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఆంగ్లభాషపై దృష్టి సారించాలి

*మరిపెడ,డిసెంబర్ 30,ప్రభాతవార్త:*

ఆధునిక ప్రపంచంలో ఆంగ్ల విద్యపై విద్యార్థులు దృష్టిసారించి ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలని పాఠశాల ప్రధనోపాధ్యాయులు డిఎస్‌విన్ మాధూరి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సీతరాంపురం పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్టొరి టెల్లింగ్, స్పెల్ విజర్డ్ పోటీలలో గెలుపొందిన డి ఎస్ సుమన్, ఎల్.మహబూబి, కె.రమ్య, ఎ.కీర్తనలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలానుగుణంగా ఆంగ్ల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులు చదివినప్పుడే పోటీ ప్రపంచంలో గెలుపొందుతారన్నారు.

# వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:* స్థానిక వ్యవసాయ కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు ఆర్ఆర్ నేత్రాలయ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల పాటు కంటి పరీక్షలు నిర్వహించగా శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల అసోసియేట్ డీన్ ఎం మాధవి పాల్గొని విద్యార్థులకు కంటిచూపు యొక్క ప్రాధాన్యగ గురించి వివరించారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే నానుడిని విద్యార్థులకు తెలియజెప్పారు. నేత్రాలయ కంటి ఆసుపత్రి వైద్యులు నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు కంటికి సంబంధించిన వ్యాయామాలు చేస్తూ కంటి చూపును రక్షించుకోవచ్చునని అన్నారు. కంటి చూపును మెరుగు పరిచే ఆహార అలవాట్లు గురించి వివరించారు. కంటి సమస్యతో ఉన్నవారికి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కె గోపాల కృష్ణమూర్తి, ఎం సిద్దప్ప, ఆర్ రమేష్, కె శిరీష, ఎం రాంప్రసాద్, మధుసూధన్‌రెడ్డి, దీపక్ రెడ్డి, రెడ్డిప్రియ, నీలిమ, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్ రాజ, బోధనేతర సిబ్బంది జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన పామాయిల్ ఎండి సుధాకర్‌రెడ్డి



*దమ్మపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త:* మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం పామాయల్ ఎండి సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మండల పరిధిలోని గండుగులపల్లిలో తుమ్మల స్వగృహంలో ఆయనను కలుసుకొని కొంతసేపు మాట్లాడారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు యొక్క వ్యవసాయ క్షేత్రాన్ని ఆయిల్‌ఫెడ్ అధికారులు సందర్శించారు. ఈకార్యక్రమంలో పామాయిల్ రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్, అశ్వారావుపేట, అప్పారావుపేట పామాయిల్ కార్మగారాల మేనేజర్‌లు, బిఆర్ఎస్ నాయకులు కాసాని నాగప్రసాద్, కోటగిరి బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన టిఎల్ఎం మేళా

*దమ్మపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త:* మండలంలోని గండుగులపల్లి కాంప్లెక్స్ పరిధిలోని ప్రాధమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన టిఎల్ఎంమేళా విజయవంతమైంది. కాంప్లెక్స్ పరిధిలోని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కీసరి లక్ష్మి, ఎఫ్ఎల్ఎం నోడల్ అధికారి జగపతి, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణలు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారు చేసిన టిఎల్ఎం తయారీ విధానం బోధనోపకరణాలు ఎలా ఉపయోగ పడుతుంది అనే విధానంను వివరించారు. ఈ మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయులు మండల స్థాయిలో జరిగే మేళాలో తప్పనిసరిగా పాల్గొనాలని కాంప్లెక్స్ హెచ్, ఎంఇఓ లక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ ప్రసాద్, రమేష్ కుమార్, సిఆర్‌పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలి

*మహబూబాబాద్,డిసెంబర్ 30,ప్రభాతవార్త:* నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వినోదాన్ని విషాదంగా మారకుండా ప్రజలు వేడుకలు జరుపుకోవాలని మహబూబాబాద్ సబ్‌డివిజనల్ పోలిస్ అధికారి సంతటి సదయ్య శుక్రవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. రాత్రివేళల్లో త్రాగి బైక్ నడపడం, బైక్‌లపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ బైక్‌లను స్నేకడ్రైవింగ్ చేస్తూ తోటివారికి ఇబ్బంది కలిగిస్తూ ఆశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి 12గంటల తర్వాత రోడ్లపై కేకులు కట్‌చేసినా, డిజేలు పెట్టి డ్యాన్సులు వేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా త్రాగులూ కనిపించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అతిఉత్సాహం చూపి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ప్రదర్శిస్తూ ప్రభుత్వ ఆస్తులను, ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తే కేసులతో పాటు నష్టపరిహారంపై చర్యలు తీసుకుంటామన్నారు. శుభాకాంక్షలు తెలిపె సందర్భంగా అసభ్య సందేశాలు, అసభ్య పోటోలు పంపిస్తే చట్టరిత్య చర్యలు ఉంటాయన్నారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకొవాలని, ప్రతిపోలిస్ స్టేషన్ పరిధిలో పోలిస్‌లు వాహణ తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహిస్తామన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిగా పి.రాములు



*మహబూబాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:* గతంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించిన అబ్దుల్‌హై బదిలీపై హన్మకొండ జిల్లాకు వెళ్లగా భద్రాద్రి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పి.రాములు జిల్లా విద్యాశాఖ అధికారిగా శుక్రవారం విధుల్లో చేరారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం.సతీష్‌రెడ్డి, నెల్లికుదురు మండల అధ్యక్షుడు యుగేందర్‌రెడ్డి, సంఘ నాయకులు విధుల్లో చేరిన జిల్లా విద్యాశాఖ అధికారి పి.రాములను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## పండ్ల,పూల మొక్కలను పెంచండి

*ఐనవోలు,డిసెంబర్30,ప్రభాతవార్త* నర్సరీలలో పండ్లు,పూలతో పాటు నీడనిచ్చే మొక్కలను పెంచాలని డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ సూచించారు.శుక్రవారం మండల కేంద్రంతో పాటు కొండపర్తి,వనమాలకనపర్తి,వెంకటాపురం,పున్నేలు గ్రామాల్లోని నర్సరీలను సందర్శించారు.నర్సరీలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పిడి మాట్లాడారు.మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ,ఏపివో నక్క కుమారస్వామి,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కత్తి దేవేందర్,పంచాయితీ కార్యదర్శిలు,టిఏ,ఫీల్డ్ అసిస్టె ంట్లు పాల్గొన్నారు.

## స.హ చట్టం సమగ్ర అమలుపై శిక్షణ

*త్రిపురారం,డిసెంబర్ 30 ప్రభాతవార్త* సమాచార హకు ్క చట ్టం 2005ను పాదర్శకంగా, సామర ్థ వంతంగా అమలు చేసేందుకు సా ్థనిక జిల్లా ్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సంఘం రాష్ట ్ర అధ్యక్షులు సరికొండ రుషికేశ ్వర్‌రాజు అధ ్వర్యంలో నిర ్వహించారు. ఈసందర్భంగా అయన మాటా ్లడుతూ సమాచార హకు ్కచట్ ్టం అమలులో ప్రభుత ్వ కార్యాలయా లో ్లని పిఐఓ, ఎపిఐఓలకు చట్ ్టంలోని సెక్షన్ 26 ప్రకారం అవగాహన కలి ్పంచారు. ఈ కార్యక్రమంలో పూర్ణ చందర్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.




## ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:* ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని మండల ప్రజలకు పోలీస్‌శాఖ సూచించింది. డిసెంబర్ 31వ తేదీ రాత్రి ఎవరైనా చట్ట విరుద్ధమైన పనులు చేసినా, కొట్టుకున్నా, రోడ్లమీద ఇబ్బందికరంగా ప్రవర్తించినా, ఇతరులకు అసౌకర్యం కలిగించినా, వాహనాలపై స్టంట్స్ చేసినా, ర్యాష్ డ్రైవింగ్ చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రోడ్లపై కేక్ కటింగ్‌లు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేయరాదన్నారు. ప్రధాన కూడలిల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు, డ్రంక్ డ్రైవ్ తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. కావున పట్టణ ప్రజలు, యువకులు నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు సజావుగా జరుపుకోవాలని పోలీస్‌లు సూచించారు.

## అనంతారం ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:* మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీ సర్పంచ్ పాయం చిన్నకామయ్య అనారోగ్య కారణాలతో సర్పంచ్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఉప సర్పంచ్‌గా ఉన్న దాసరి నాగేంద్రరావు మిగతా పంచాయతీ పాలకవర్గం పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని, ఒక విధి విధానం లేకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని, మా పట్ల దురుసుగా మాట్లాడుతూ హుకుం జారీ చేస్తున్నారని అంటూ జిల్లా పంచాయతీ అధికారికి పంచాయతీలోని 8 మంది వార్డు సభ్యులలో ఏడుగురు వార్డు సభ్యులు వినతి చేసుకున్నారు. అదే విధంగా ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం పెడుతూ స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తికి శుక్రవారం వార్డు సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఎంపిడిఓ ద్వారా డిపిఓకు పంపాలని కోరారు.

## నిబంధనలు పాటిస్తూ వేడుకలు జరుపుకోవాలి
## ఎస్ఐ శ్రావణ్ కుమార్



*దమ్మపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త:* ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ శ్రావణ్ కుమార్ మండల ప్రజలకు శుక్రవారం ఓ ప్రకటనలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోషరమైన వాతావరణంలో జరుపుకునే నూతన సంవత్సర వేడుకలలో మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడి మీ కుటుంబాలలో విషాదం నింపవద్దని అన్నారు. ప్రతీ పౌరుడు బాధ్యతగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. 31వ తేదీ రాత్రి నిర్ణీత సమయంలోనే మద్యం దుకాణాలు, డాబాలు, బార్లు, రెస్టారెంట్‌లు, హోటల్స్ మూసివేయాలన్నారు. ప్రధాన కూడలిలో పోలీస్ పికెటింగ్ ఉంటుందని ముమ్మరంగా తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిజెలకు అనుమతి లేదని, ర్యాలీలు, బాణసంచా పేలుడు నిషేదమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా చర్యలు ఉంటాయని అన్నారు. వాహనాల సైలెన్సర్‌లను తీసివేసి శబ్ధ కాలుష్యం చేస్తూ తిరగరాదని ఇతరులను ఇబ్బంది పెడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. కావున ప్రజలు పోలీస్‌లకు సహకరిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అన్నారు.

# టిఎన్‌జీవోస్ తాలూకా యూనిట్ ఆఫీస్ నిర్మాణానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే



వైరా,డిశెంబర్30,ప్రభాతవార్త:

వైరా టిఎన్‌జీవోస్ తాలూకా యూనిట్ ఆఫీస్ నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్ ఆధ్వర్యంలో శుక్రవారం వైరా తాలూకా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, యూనియన్ బాధ్యుతలతో కలిసి వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములునాయక్‌ని కలిసి భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ తాను ప్రభుత్వ ఉద్యోగిగానే పనిచేసి రాజకీయాల్లో రావడం జరిగిందని, వారి సమస్యల పట్ల అవగాహన ఉందని, తాలూకా యూనిట్ పరిధిలో గల ఉద్యోగుల సౌలభ్యం కోసం తాలూకా యూనిట్ ఆఫీస్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నిధుల నుంచి తక్షణ సహాయంగా రూ.5లక్షలను మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్‌కి లేఖ ఇచ్చారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నందగిరి శ్రీను, ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా, ట్రెజరర్ బాగం పవన్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, వైరా యూనిట్ సెక్రటరీ సవర్జన్‌పాల్, జిల్లా బాధ్యులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 30

సింగరేణి మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం ఖమ్మంలోని ఎంపి నామా నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో అందజేసారు. కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సింగరేణి మండల అద్యక్షులుగా ఎన్నికైన పెదబోయిన ఉమాశంకర్‌ను ఈ సందర్బంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నాయకులు బత్తుల శ్రీనివాస , దిశ కమిటి సబ్యులు తొడిదల గూడెం సర్పంచ్ బానోతు కుమార్, డేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, ఎదలపలి రాము, రాంకిషోర్‌నాయక్, బూక్యా మోతీలాల్ నాయక్ పాల్గొన్నారు.

## పిల్లల పోషణపై శ్రద్ధ వహించాలి



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 30

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ విషయంలో టీచర్లు శ్రద్ధ వహించాలని సిడిపిఎఓ దయామణి అన్నారు కామేపల్లి ప్రాజెక్టు పరిధిలోని సింగరేణి మండలం అప్పాయిగూడెం రైతువేదికవద్ద శుక్రవారం ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిపివో మాట్లాడుతూ ప్రీస్కూల్స్ కార్యక్రమాలను బలోపేతం చేయడంతోపాటు 2023 జనవరిలో నిర్వహించాల్సిన టైం టేబుల్ ప్రకారం ఎలా నిర్వహించాలనేది నిర్వహించారు. గ్రోత్ మానటరింగ డివైజస్ శుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రతి నెలా పిల్లలందరి బరువును తీసి గ్రోత్ కార్డులో పిల్లలు, తల్లుల పోషణ స్థితిని తెలియజేయాలన్నారు.

అదేవిధంగా సూపర్వైజర్లు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించినపుడు 52 కాలమ్స్‌కు సంబందించి చెక్‌లిస్టును వివరించారు. ఎన్‌హెచ్‌పిఎస్ యాప్‌గురించి తెలియజేయడంతో పాటు పిల్లల హాజరు ఎఫ్‌టిఆర్, డైలీ హాజరును వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు

## బీమాతో కుటుంబానికి ఆర్థిక భరోసా



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 30

ప్రతి కుటుంబం తమ ప్రయోజనాల కోసం భీమా చేయించుకోవడం వల్ల ఆ కుటుంబానికి ఆర్ద్ధిక భరోసా ఉంటుందని కారేపలి ఎస్‌బిఐ మేనేజర్ ఎస్ విజయ్‌కుమార్, డే పాయింట్ ఖమ్మం ఏరియా మేనేజర్ పి కిషోర్ అన్నారు కారేపల్లిలో కుసుమ కస్టమర్ సర్వీసు పాయింట వద్ద శుక్రవారం ప్రదానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకంలో బాగంగా మంజూరైన రూ 2లక్షల చెక్కును కారేపల్లికి చెందిన కొండ్రు సత్యంకు అందజేసారు. ఇటీవల కొండ్రు ఉపేంద్ర మృతి చెందడంతో భర్త సత్యంకు బీమా చెక్కు ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ ప్రమాధ సాదారణ బీమా వర్తించేలా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బీమా పథకాలు మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో ఉన్నాయన్నారు సంవత్సరానికి రూ. 436 ప్రమీయం చెల్లిస్తే పథకం అయిన 45 రోజుల తరువాత బీమా వర్తిస్తుందన్నారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2లక్షల నామినికి అందజేస్తామన్నారు 18 సంవత్సరాల పైబడి 50 సంవత్సరాలు ఉన్న వారు అర్హులుగా ఉంటారన్నారు ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్, అకౌంటెంట్ దీనారావు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పట్ల ఉదారత చాటిన డాక్టర్ గంగరాజు

### - స్వంత ఖర్చులతో ఆర్టిసీ బస్‌పాస్‌ల అందజేత



కల్లూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త

తాను పుట్టిన ఊరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామపంచాయితీలో ఉన్న దివ్యాంగుల పట్ల ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు ఉచితంగా బస్‌పాస్‌లు తన మాతృమూర్తి పెద్దకోరుకొండి సర్పంచ్ వేము రత్తమ్మ ద్వారా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామపంచాయితీలో సత్తుపల్లి ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా నిర్వహించారు. దివ్యాంగులందరికీ బస్‌పాస్‌లకు అయ్యే ఖర్చు తాను భరిస్తానంటూ ముందుకు వచ్చిన ప్రముఖ వైద్యులు వేము గంగరాజు ముందుగా గ్రామంలో చాటింపు వేయించి, గ్రామంలో ఉన్న దివ్యాంగులందరినీ చైతన్యపరిచారు. ఈ సందర్భంగా దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ స్మశానవాటికల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



వైరా,డిశెంబర్30,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డులో ఉన్న ఎస్సీ మాదిగలకు చెందిన రెండు స్మశానవాటికల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ఆధ్వర్యంలో శాంతినగర్ ఎస్సీ కాలనీ పెద్దలు మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమీషనర్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. చైర్మన్, కమీషనర్ స్పందించి జూన్7న జెసిబితో పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. పాత స్మశానవాటికలో కూడా పిచ్చి మొక్కలను తొలగించి రహదారి సౌకర్యం, రెండు స్మశానవాటికలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ కమీషనర్‌కి కౌన్సిలర్ కోటయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పమ్మి తిరుమలరావు, పమ్మి గాంధి, కొమ్ము లక్ష్మయ్య, పమ్మి వెంకయ్య, మోదుగు మధు, పమినమ విజయరాజు పాల్గొన్నారు.

## ముందస్తు గిరిజన సంఘ నాయకుల అరెస్ట్



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 30

తెలంగాణ లంబాడీ పోరాట సమితి ప్రగతిభవన్ ముట్టడి పిలుపు మేరకు బయల్లేరిన గిరిజన సంఘ నాయకులు కారేపల్లి ఎస్ఐ రామారావు ముందస్తుగా అరెస్ట్ చేసారు. ప్రతి మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్‌కు భూమి కేటాయించాలని కోరుతూ ఎల్‌హెచ్ పిఎస్ ఆద్వర్యంలో చేపట్టిన ధర్నాకు బయల్దేరుతుండగా కారేపల్లి మండల అధ్యక్షులు రమేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌నాయక్, గుగులోతు రమేష్, వంశీ, విఘ్నేశ్‌లను అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన యూనివర్శిటి ఏర్పాటుచేయాలని ప్రతి గ్రామ తండాలకు రూ. 5కోట్లు బడ్జెట్ కేటాయించాలని భూమిలేని గిరిజనులకు 3 ఎకరాలు కేటాయించడంతోపాటు గిరిజన బంధు వర్తింపచేయాలని కోరారు.

## సంత వెంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు

కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 30



కారేపల్లిలో గల సంతలోగల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశికి సంబందించిన ఉత్తర ద్వార దర్శనంకు ఏర్పాటుచేస్తున్నారు తెల్లవారుజామున 4.30 గంటలకు వైకుంఠ ఏకాదశి సందర్బంగా ఉత్తర ద్వారంలో దర్శనం అయ్యేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు ఉదయం 5 గంటల నుండి సర్వదర్శనం ఉంటుందని భక్తులు కోవిడ్ నిబంధనలు అనుసరించి ఆలయాన్ని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు తెలిపారు

# సండ్రపై పని కట్టుకొని దుష్ప్రచారం చేయడాన్ని తిప్పి కొట్టాలి



సత్తుపల్లి,డిసెంబర్ 30, ప్రభాతవార్త: ప్రజల మధ్యే ఉంటూ నియోజవర్గ అభివృద్ధే ధ్యేయంగా అన్ని వర్గాలు కుల, మతాలకు అతీయుతంగా అన్ని సామాజిక వర్గాల వారిని సమానంగా చూస్తూ నిశ్వార్ధంగా ప్రజా సేవచేస్తున్న దళిత ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యపై పని కట్టుకొని కొందరు దుష్ప్రచారం చేయడాన్ని తిప్పి కొట్టాలని నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల బీఆర్ఎస్ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాస్‌రావు శుక్రవారం పిలుపుని చ్చారు. ఎమ్మెల్యే సండ్ర 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ప్రజల మధ్య ఉంటూ సేవ చేస్తూ అన్ని వర్గాల ప్రజలలో జన హృదయ నేతగా పేరు గాంఛిన ఎమ్మెల్యే సండ్రను కొందరు కావాలని కులాల పేరుతో చిచ్చు పెడుతున్నారని అలాంటి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని రావూరి పత్రికలకు తెలిపారు. కుటుంబ సభ్యులకు అందుబాటులో లేకుండా అనుక్షణం నియోజకవర్గ ప్రజలే కుటుంబ సభ్యులుగా వారి మధ్యనే ఉంటూ మంచికి, చెడుకు ఆపద కాలంలో వారి కుటుంభ్యుల కంటే ముందగా స్పందించి వచ్చే నాయకడు ఎమ్మెల్యే సండ్ర అని అన్నారు. గతంలో కరోనా విపత్తు వచ్చినప్పుడు రక్తం పంచుకొని పుట్టి బిడ్డలు, భార్య, భర్తలు సొంత మనుషులు దగ్గరకు వెళ్లడానికి వెళ్లలేని సమయంలో సైతం తన కుటుంబాన్ని మరిచిపోయి నియోజకవర్గాన్ని వదిలి వెళ్లకుండా తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజల వద్దకు వెళ్లి వారి అవసరాలు తీర్చి మనోధైర్యం చెప్పిన నాయకుడు ఎమ్మెల్యే సండ్ర అని అన్నారు. నాయకులన, కార్యకర్తలను సైతం నిద్ర పోనివ్వకుండా ఆపద ఉన్న వారిని ఆదుకోవడమే మానవత్వం అని చెప్పిన నాయకుడని అలాంటి వ్యక్తిపై దుస్ప్రచారం చేస్తున్నారంటే ఆదేవుడు కూడా క్షమించడని హితవు పలికారు. కుల మతాలకు అతీయుతంగా పని చేసే నాయకులు మన ఎమ్మెల్యే సండ్ర అని ఇప్పటి వరకు మొద్దు నిద్రలో ఉండి ఓట్లు వనస్తున్నాయంటే పగటి వేషగాళ్ల లాగా పని కట్టుకొని దుస్ప్రచారాలు చేస్తూ కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టే వారిని ఖండించే బాధ్యత మనపై ఉందన్నారు. ఎవడో ఏదో మాట్లాడుతున్నాడులే మనకెందుకులే అని వదిలేస్తే అది మనకే నష్టమన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలను మన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సారధ్యంలో నిర్వహిస్తున్న పనులు ప్రతిఒక్కరికి వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## అన్ని మతాలను గౌరవిస్తున్న తెలంగాణ ప్రభుత్వం



సత్తుపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాల వారి పండుగ పర్వదినాలను గౌరవిస్తూ వస్తుందని సత్తుపల్లి తహసీల్దార్ టి. శ్రీనివాస్ అన్నారు. నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు అలవాల కరుణాకర్ నిర్వహణలో శుక్రవారం ఎన్టీఆర్ నగర్ క్రీస్తు సంఘం చర్చి ఆవరణలో సత్తుపల్లి మండంలోని 80 క్రైస్తవ ప్రార్థన మందిరాల పాస్టర్ల ద్వారా క్రైస్తవులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతి బింభంగా తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగలను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తుందని సమాజంలో ఒకరి మతాన్ని మరొక మతం వారు ద్వేషించకుండా గౌవరించుకుంటూ ఐక్యంగా మెలగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల సమన్వయ కర్త చిత్తులూరి ప్రసాద్,, వార్డు కౌన్సిలర్ నడ్డి జమలమ్మ, తడికమల్ల ప్రకాషరావు, ఎన్సీపి క్రిస్మస్ వేడుకల చైర్మన్ ద్వారా యేసురత్నం ఫాస్టర్లు విజయ్ కుమార్, సాంసన్, మాథ్యూస్, రెవెన్యూ అధికారులు సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం కోసం పల్లె దవాఖానాలు ఏర్పాటు ఘనత కేసీఆర్‌దే



కల్లూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం కోసం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం కల్లూరు పట్టణంలోని రైతు వేదికలో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు అధ్యక్షతన జరిగిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 22 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లు, రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 50 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. జనవరి 6వ తేదీన మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయితీలో పూర్తైన రహదారుల నిర్మాణాలు మంత్రిచే ప్రారంభిస్తామని, అలాగే జనవరి 10వ తేదీన సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో షాదీఖానాలకు రూ. 3.50 కోట్లు మంజూరు చేశారని, వాటి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిడిఓ బి. రవికుమార్, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు మండల రైతు సమన్వయ సమితి డాక్టర్ లక్కినేని రఘు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడులో చర్చిని ప్రారంభించిన సండ్ర



తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 30 మండల పరిదిలోని బిల్లుపాడులో నూతనంగా నిర్మించిన చర్చిని ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మం ఆద్వర్యంలో ఎంఎల్ఏకు స్వాగతం పలికారు. అనంతరం పాస్టర్ ప్రార్ధనలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, రెడ్డం వీరమోహనరెడ్డి, డి వెంకట్‌లాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, శీలం కోటారెడ్డి, జొన్నలగడ్డ కిరణ్ పాల్గొన్నారు.

## బాదితుడికి కిరాణ సరుకులు వితరణ

తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 30



మండల పరిధిలోని పాత మిట్టపల్లికి చెందిన గుత్తికొండ ఆదాం తలసే మియా వ్యాధితో బాధ పడుతు న్నాడు. ఆయనకు తండ్రి లేడు. తల్లి ఆరోగ్యం బాగోలేదు. తమ్ముడు వినోద్ రోజూ కూలికి వెళ్లి వారిని పోషించుకుంటున్నాడు., ఆదాంకు పింఛన్ కూడా రావటం లేదు. దాతల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో అదే గ్రామానికి చెందిన బూర్లు లాలయ్య, మార్పు స్వచ్ఛంధ సంస్త నిర్వాహకులు గుడిమెట్ల కవితకు తెలియజేయగా వైరాకు చెందిన తాను తన పుట్టిన రోజు సందర్భంగా ఆదాం కుటుంబానికి నెలకు సరిపడా సరుకులు తన వంతుగా చిన్న సహాయంగా అందించినట్లు ముగ్గు సందీప్ చెప్పారు.




## నూతన సంవత్సర వేడుకల్లో మితిమీరితే చర్యలు



పెనుబల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎవరైనా మద్యం మత్తులో ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చినా, ఇతరులను ఇబ్బంది పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హనోక్ తెలిపారు. శుక్రవారం సీఐ న్యూ ఇయర్ వేడుకలను ఉద్దేశించి మాట్లాడారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్ణీత సమయంలోనే మద్యం దుకాణాలు, దాబాలు, బార్లు, రెస్టారెంట్లు, హోటళ్ళు మూసివేయా లన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ఠమైన పోలీస్ బందోబస్తు, అన్ని ప్రాంతాల్లో పోలీస్, పెట్రోలింగ్, విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల బారినపడి మీ కుటుంబాల్లో విషాదం నింపొద్దని సూచించారు. వాహనచోదకులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ర్యాలీలు, బాణాసంచా, పేలుడు నిషిద్ధమని సీఐ తెలిపారు.

## ఓసీ భూ నిర్వాసిత రైతులకు నష్టపరిహారం చెల్లించండి



సత్తుపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త: సత్తుపల్లి జేవీఆర్ ఓసీ విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన లింగపాలెం, రేజర్ల గ్రామాలకు చెందిన రైతులకకు నష్ట పరిహారం అవార్డు జారీ చేసి సత్వరమే రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం ఖమ్మం అ ధనపు జిల్లా కలెక్టర్ బి.మధుసుధన్‌ను కలెక్టరట్ లో కలిసి మాట్లాడారు. అదే విధంగా గ్రీన్‌ఫీల్డ్ హైవే ఏర్పాటు కోసం రైతులు దగ్గరుండి నిర్ణీత భూమిని తగు నష్టపరిహారాన్ని అందజేసి సేకరించగా, ప్రస్తుతం నిర్ణీత తెలిపిన భూమి కనత్నా ఎక్కువ మొత్తంలో భూమిని రైతు దగ్గరి నుంచి సేవకరించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించి చెల్లించిన నష్ట పరిహారానికి అధనంగా సేకరించిన భూమికి తగు నష్టపరిహారాన్ని రైతులక చెల్లించాలని ఎమ్మెల్యే సండ్ర అధనపు కలెక్టర్ బి. మధుసుధన్‌ను కోరారు.

## అరుణోదయ సుబ్బారావు సంతాపసభ



తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 30 తల్లాడలో ఐఎఫ్‌టియు, సిపిఐ(ఎంఎల్-ప్రజాపంథా) ఆధ్వర్యంలో అరుణోదయ సుబ్బారావు సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూ సుబ్బారావు చిన్ననాటి నుండి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పాటలకు ఆకర్షితులై తల్లిదండ్రులు పెట్టిన పేరును మార్చుకుని శ్రీకాకుళ రైతాంగ పోరాటంలో అమరులైన సుబ్బారావు ప్రాణిగ్రహి పేరు పెట్టుకుని 40 సంవత్సరాలు దోపిడి లేని సమాజం కోసం ఆట పాటల ద్వారా సిపిఐ ఎంఎల్-ప్రజాపంథా మాస్‌లైన్‌లో చివరిశ్వాస వరకు పనిచేసారన్నారు. వారి ఆశయ సాధనకు పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లాల్మియా, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, పటాన్, నాగుల్‌మీరా, అఖిల బారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ నాయకులు కొండి వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టియు తల్లాడ మండల నాయకులు వెంకటేశ్వర్లు, జయకృష్ణ, శంకర్, రంజాన్, హుస్సేన్ పాల్గొన్నారు.

# రైల్వే భూమి ఫట్..!

- కోట్ల రూపాయల భూమిని కాజేసిన బడావ్యాపారులు - దారిని మూసి.. గోడను కట్టి..
- కనుమరుగవుతున్న ప్రభుత్వ భూములు - హద్దులు చెరిపేస్తున్నారు
- ప్రభుత్వ భూములకు ప్రైవేటు పట్టాలు- సర్వేయర్లు, తహసీల్దార్ల కుమ్మక్కు.... వ్యాపారులకు ధారాదత్తం

**- ప్రభుత్వానికి పంగనామాలు**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :*

డబ్బుకోసం అధికారులు బరితెగిస్తే ఏదైనా చేయగలరని రుజువు చేస్తున్నారు... వ్యాపార వేత్త విసిరే కాసులకు కక్కుర్తిపడిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను అప్పనంగా వారి చేతుల్లోపెడుతున్నారు. కాసులుంటే చాలు ఉద్యోగం పోయినా పర్వాలేదు అనే మొండిధైర్యంతో ఉన్నతాధికారుల ఆదేశాలను



సైతం తుంగలోతొక్కి ప్రభుత్వానికి పంగనామాలు పెడుతున్నారు. ప్రాణం మీదకు వచ్చినప్పుడు రాజకీయనాయకులను పావులుగా వాడుకుని కొలువులను కాపాడుకుంటున్నారు. వివరాల్లోకి వస్తే.... వరంగల్ జిల్లా నెక్కొండ మండలకేంద్రంలోని చల్లా గోదాముల సమీపంలోని సర్వే నంబర్ 85లోగల భూమిపై అధికారుల స్పందన కరువైంది. కోట్ల రూపాయల విలువచేసే భూమిని కాజేసిన వారిపై చర్యలు తీసుకోవడంలోఅధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. రైల్వే అక్వేషన్‌లో ఉన్న భూమికి పట్టా ఇచ్చిన వ్యక్తిపై చర్యలు తీసుకో వడంలేదు.

**- రైల్వేభూమి కబ్జా..:**

ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు భూబకాసురులు దర్జాగా పాగావేసి వారి ప్రైవేటు స్థలం అనే విధంగా చదునుచేసి వాటిపై సర్వహక్కులు ఉండేలా రెవెన్యూ అధికారులను



మచ్చిక చేసుకోవడంలో బడావ్యాపార వేత్తలు దిట్టగా మారారు. భూకబ్జాను రెవెన్యూ అధికారుల కనుసైగల్లోనే కబ్జా జరిగిందని మండలంలోని ప్రజలు చెప్పుకొస్తున్నారు.

**- స్పందించని రెవెన్యూ అధికారులు..:**

సర్వే నంబర్ 85లోని 33గుంటల




భూమిపై నకిలీ పట్టా సృష్టించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. రెవెన్యూ అధికారులు కూడా భూమిపై ఎలాంటి వివరణ ఇవ్వడం లేదు. గతంలో అనేక సార్లు సర్వేచేసిన అధికారులు భూమిపై ప్రైవేటు వ్యక్తులకు చెందిందా లేక రైల్వేకు చెందిదా అనే విషయంపై ఎలాంటి స్పందన లేదు. దీంతో కోట్ల రూపాయల విలువ చేసే భూమిని పక్కా ప్రణాళికతో గోదాముల నిర్వాహకులు కాజేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీరికి కొంతమంది అధికారులు కూడా సహకరిస్తున్నారని పలువురు అంటున్నారు. ప్రస్తుతం రైల్వే అధికారులు



మూడవ లైన్‌కోసం చేపడుతున్న సర్వేలో ప్రభుత్వ భూమిని తిరిగి తీసుకోవడానికి ప్రయత్నిస్తుండగా గోదాముల నిర్వాహకులు తమ భూమి అంటూ నకిలీ పట్టా సృష్టించారు. దీనికి రెవెన్యూ అధికారులు కూడా ఎలాంటి వివరణ ఇవ్వడం లేదు.

**-కోట్లాది రూపాయల భూమిని కాజేసిన వ్యాపారులు..:**

మండలకేంద్రంలోని భూమికి రెక్కలొచ్చాయి... గతంలో ఎకరాల్లో ఉన్న రేటు ప్రస్తుతం గజాలలోకి చేరింది. సర్వే నంబర్ 85లోని 33గుంటల భూమి గజానికి సుమారు పదివేలు పలుకుతుంది. పెద్దమొత్తంలో భూమిని కాజేయాలని చూస్తున్న వ్యాపారులకు పలు శాఖల అధికారులు కూడా సహకరిస్తున్నారని సమాచారం. కోట్ల విలువ చేసే భూమిని కాజేయడానికి ప్రయత్నించిన రెవెన్యూ సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆబాది భూములను కాపాడాల్సిన అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

**- దారిని మూసి.. గోడను కట్టి...:**

మండలకేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీవాసులు శ్మశాన వాటికకు వెళ్లడానికి దారి ఉండేది. ఈ దారి నుంచి ఎస్సీ హాస్టల్



విద్యార్థులు కూడా నడిచివెళ్లేవారు. వీరితోపాటు గ్రామానికిచెందిన రైతులు కూడా తమ వ్యవసాయ భూములకు ఈదారినుంచే వెళ్లేవారు. గోదాముల నిర్మాణం చేపట్టిన సమయంలో దారిని మూసి గోడను నిర్మించారు. దీంతో శ్మశాన వాటికకు చేరుకోవడానికి నాలుగు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దారిని కూడా కబ్జాచేసిన వ్యక్తులపై కనీసం చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారు. దారిని పునరుద్ధరించాలని కాలనీవాసులు పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి స్పందన లేదు.

**- చర్యలు తీసుకుంటారా....:**

పలు అక్రమాలకు తెరలేపిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటారా.... లేరా.. అని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎన్నో అక్రమాలకు




పాల్పడిన విశ్రాంత వీఆర్వో నుంచి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వ భూమిని కాపాడి దారిని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. భూమిని కబ్జాచేసిన వ్యక్తులపై, కబ్జాకు సహకరించిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రజిత కుటుంబానికి ఆర్థికసాయం

*ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :*

అనారోగ్యంతో మరణించిన యూనివర్శిటీ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ ఉమెన్స్ కళాశాల పార్ట్‌టైం అధ్యాపకురాలు రజిత కుటుంబానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం పీజీ మహిళా కళాశాల ఆధ్వర్యంలో రెండులక్షల రూపాయల ఆర్థిక సాయంను అందచేశారు. యూనివర్శిటీ పీజీ మహిళా కళాశాలలో అసోసియేషనన ప్రొఫెసర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ సౌజన్య పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టరన వై.రాంబాబు చేతుల మీదుగా రజిత ఇద్దరు కుమార్తెల పేరుపై రెండులక్షల రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌ను అందచేయడం జరిగింది. కేయూలో పనిచేసునతన్న పార్ట్ టైం అధ్యాపకులను కూడా విశ్వవిద్యాలయం ఆదుకోవాలని సంఘ అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు, వైస్‌చాన్సలర్‌కు విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం బాధ్యులు డాక్టర్ టి.నాగయ్య, పార్ట్ టైం అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్‌నాయక్, డా.తిరునారి శేషు, డా.రవి, డాక్టర్ ఎర్రబోజు రమేష్, డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ నివాస్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్‌రాజు, డాక్టర్ రవీందర్ పాల్గొన్నారు.




## ఎస్సై కానిస్టేబుల్ ఈవెంట్స్‌కు క్వాలిఫై అయిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు



*నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

కష్టపడితే ఏమైనా సాధించవచ్చని నిరూపించారు నిరుపేద కుటుంబానికి చెందిన ఆ ముగ్గురు. లక్ష్యం సాధించేందుకు వారు శ్రమించి ఫలితం సాధించారు. మూటాపురం గ్రామంలోని ఒకే కుటు ంబంకు చెందిన ముగ్గురు ఎస్సై కానిస్టేబుల్ ఈవెంట్స్‌కు క్వాలిఫై అయ్యారు. క్వాలిఫై అయిన వారిలో మందుల రఘువర్మ, మందుల ఆనంద్ (కానిస్టేబుల్), మందుల తేజస్వినీ ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఈ ముగ్గురు ఎస్సై కానిస్టేబుల్ ఈవెంట్స్‌కు క్వాలిఫై అవ్వడం పట్ల మూటాపురం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హీరాబెన్ మృతికి ఘనంగా నివాళలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*



ప్రధాని నరేంద్రమోడి మాతృమూర్తి హీరాబెన్ మృతి చెందడం చాలా బాధాకరమని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లిలో స్వర్గీయ హీరాబెన్ చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఎస్‌కే.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు భవనాసి దుర్గారావు, మన్నె రాధాకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టిపి పాలేరు అధికార ప్రతినిధిగా పసుపులేటి నియామకం

*నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*



వైఎస్సార్‌టిపి పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధిగా నేలకొండపల్లికి చెందిన పసుపులేటి సైదులు నియామకమైనారు. ఈ మేరకు వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల ఆధేశాలతో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు శుక్రవారం నియామకపు పత్రాన్ని ఇక్కడికి పంపారు. గతంలో పసుపులేటి సైదులు నేలకొండపల్లి మండల వైఎస్సార్‌టిపి అధ్యక్షుడుగా పని చేసారు. తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి భాద్యతలను అప్పగించిన వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల, జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబులకు వైఎస్సార్‌టిపి పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు కృతజ్ఞతలు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో వైఎస్సార్‌టిపిని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. వైఎస్సార్‌టిపి పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధిగ్గా పసుపులేటి సైదులు నియామకం కావడం పట్ల నేలకొండపల్లి మండల వైఎస్సార్‌టిపి అధ్యక్షుడు రూప్లానాయక్, నాయకులు బోయిన ఉపేందర్, గుడవర్తి స్వరూపారాణి, కాశీబ్రహ్మాం, చిట్యాల సైదాబాబు హర్షం ప్రకటించారు.

## మణుగూరు పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### - ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:*



పట్టణాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో భాగంగా మణుగూరు పట్టణాన్ని ఆదర్శవంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తానన్నారు. పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది భావితరాలకు అద్భుతమైన పట్టణాన్ని అందించడం కోసం కృషిచేస్తానన్నారు. ఈసందర్భంగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.50లక్షల అంచనా వ్యయంతో త్వరలోనే వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయన్నారు. మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఏఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీకృష్ణావతారము

### -బలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీస్వామి వారు వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్స వాలను పురస్కరించుకుని దశవతారాలలో భాగంగా 8వ అవతారమైన శ్రీబలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం అర్చకులు,అధికారులు ఉదయాన్నే మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ శ్రీబలరామవతారంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణం జరిగే మిథిలాస్టేడియంకు తీసుకుని వచ్చారు. శ్రీబలరామవతారంలో ఉన్న భద్రాద్రి రాముడిని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులారా వీక్షించారు. మహారాజభోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి సేవ జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. కాగా శనివారం శ్రీస్వామి



వారు శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**-శ్రీకృష్ణావతారం విశిష్టత**

వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్స వాల సందర్భంగా నేడు శనివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా అవతరించి, దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన వారిని వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి బోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధులున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభఫలితాలను పొందుతారని పురాణాలలో ఉంది.

## రాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయడం సంతోషంగా ఉంది

### - 2022లో పోలీస్‌శాఖ సమర్థవంతంగా పనిచేసింది
### - జిల్లా వ్యాప్తంగా 5274 కేసులు నమోదు
### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*




భారత రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యటన విజయవంతం కావడం ఆనందాన్ని ఇచ్చిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లాలో శాంతిభద్రతలు చేపట్టిన పనులు క్రైం రిపోర్టు విషయాలను 2022 ఏడాదిలో పోలీస్‌శాఖ సమర్థవంతంగా పనిచేసిందని, అందుకు తనకు సహకరించిన ప్రతీ పోలీస్‌కు ధన్యవాదాలని అన్నారు.2022 ఏడాదిలో జిల్లావ్యాప్తంగా సుమారు 5274 కేసులు నమోదు అయ్యాయని, అందులో ఈ సారి గతంలో కంటే నేరాల శాతం తగ్గిందని అన్నారు. జిల్లాలో ప్రతీ ప్రాంతంలో సీసీ కెమేరాల ఏర్పాటుకు ప్రజలను భాగస్వాములను




చేసి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3174 సీసీ కెమేరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నేరాల తగ్గుదలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని నేరస్తుల ఆటకట్టిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది 17న మెడికల్ క్యాంపులను ట్రైబల్ ప్రరాంతాల్లో ఏర్పాటు చేసి తద్వారా 8950 కుటుంబాలకు వైద్యసేవలు అందించారన్నారు. జిల్లాలో 28 పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 5274 కేసులు నమోదయ్యాయని, వాటిలో నేరాల తీవ్రత ఎక్కువగా ఉన్న కేసులు సుమారు 2319 నమోదు అయ్యాయని, జిల్లాలో మావోయిస్టులకు 46 మందిని అరెస్టు చేశామని అన్నారు. చోరీ కేసులు 474 కాగా 640 మందిని అరెస్టు చేయగా రూ.4,15,93,877 సొత్తు చోరీకి గురైందని, అందులో రూ.1,66,82,814 విలువైన సొత్తు రికవరీ చేశారని అన్నారు. గుట్కా కేసులు జిల్లాలో 110 నమోదు కాగా 203 మందిపై కేసులు పెట్టగా వారి నుంచి రూ.45,78,959 విలువైన గుట్కాను స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ ఏడాది 1087 మంది జాబ్ వెరిఫికేషన్‌కు ధరఖాస్తు చేసుకోగా 857 మంది జాబ్‌లో జాయిన్ అయ్యారని, పాస్‌పోర్టు కోసం 5928 ధరఖాస్తులు రాగా 5879 వెరిఫికేషన్‌ను పూర్తి చేశామని అన్నారు. అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న కేసుల్లో 106 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అక్రమ ఇసుక తరలింపులో 158 కేసులు నమోదు కాగా గేమింగ్ యాక్టు కేసులు 163 వరకు నమోదయ్యాయని, గంజాయికి సంబంధించిన 49 కేసులు కాగా 108 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2374.995 కేజీల గంజాయి, రూ.4,74,99,900 విలువైన గంజాయి




స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆపరేషన్ ముష్కాన్, స్మైల్ ఆపరేషన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 81 మంది చిన్నారులను రక్షించామని, అందులో బాలురు 67 మంది కాగా బాలికలు 14 మందిని రక్షించామని తెలిపారు. షీటీం ఆధ్వర్యంలో 150 అవగాహన కార్యక్రమాలను చేపట్టి 120 కేసులను మోదు చేశామని అన్నారు. ఈ సమావేశంలో ఓఎస్డీ టి.సాయిమనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజు, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరాం, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బొకేలు, శాలువాలు వద్దు

### వృధా ఖర్చుల స్థానంలో ఒక మంచి పనికి ముందుకు రండి
### నూతన సంవత్సరానికి ఒక కొత్త నిర్ణయం తీసుకోండి
### ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రరరజలకు మంత్రి పువ్వాడ విజ్ఞప్తి

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*



నూతన సంవత్సరం 2023సందర్భంగా తనను కలవటానికి వచ్చే వారు ఎవ్వరూ కూడా బొకేలు, శాలువాలు తీసుకురావద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇతర నేతలను, అధికారులను కలవటానికి వెళ్ళేటప్పుడు కూడా ఇదే విధంగా ముందుకు వెళ్ళాలని కోరారు. అలాంటి వృధా ఖర్చుల స్థానంలో విద్యార్థులకు ఉపయోపడే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. వాటి స్థానంలో విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, బ్యాగులు, వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిళ్లు, అంగన్వాడీ పిల్లలకు మ్యాట్లు, చిన్న వాటర్ బాటిళ్ళు , ఇతరత్రా వాటిని అందించాలని కోరారు. రానున్న నూతన సంవత్సరం 2023 సందర్భంగా అందరూ ఒక కొత్త నిర్ణయం తీసుకొని అమలు చేయాలని కోరారు. నూతన సంవత్సరంలో పాటుగా జన్మదినాల సందర్భంగా ఇలాంటి సమాజ రహిత కార్యక్రమం చేపట్టడం ద్వారా పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నరు. వివిధ కార్యక్రమాల సందర్భంగా కూడా ఇదే విధానాన్ని పాటించాలని కోరారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు ఈ దిశగా రానున్న జనవరి 1వ తేదీ నుండి నిర్ణయాన్ని అమలు చేసి జిల్లాలో వో సరికొత్త విధానానికి నాంది పలుకాలన్నారు. నాయకులు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని ఆయా పాఠశాలల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు.

## నిష్ణాతులైన అధ్యాపకులను నియమిస్తాం

### -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

*భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఆధ్వర్యంలో నడుపబడుతున్న డిగ్రీ కళాశాల యందు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల వసతులతో పాటు పౌష్టికరమైన ఆహారంతో పాటు, నాణ్యమైన విద్యబుద్ధులు నేర్పించడానికి నిష్ణాతులైన అధ్యాపకులను నియమించడం జరుగుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సీవో గురుకులం డేవిడ్‌రాజ్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని గురుకులం డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతున్న అతిథి అధ్యాపకుల డెమో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అతిథి పోస్టుల కొరకు ధరఖాస్తు చేసుకున్న వారందరిని క్లాసులలో విద్యార్థిని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో ఉత్తమ ర్యాంకులు సాధించేలా ముఖ్యంగా భౌతికశాస్త్రం, తెలుగు, ఇంగ్లీష్, జువాలజీ, రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ సంబంధించిన వారిని ప్రత్యేకంగా డెమో ద్వారా పరిశీలించి వారి చాతుర్యాన్ని బట్టి అతిథి అధ్యాపకులుగా నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ డెమో ప్రక్రియ నిష్ణాతులైన నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, డెమో ద్వారా విద్యార్థులకు బోధిస్తున్న అధ్యాపకులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, వారి ప్రతిభ ఆధారంగా తప్పనిసరిగా వారికి నియామక పత్రాలు త్వరలో అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వప్నకుమారి, వైస్ ప్రిన్సిపల్ మనిషా, రాజేశ్వరి, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

